కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 27, జూలై 2025 | 16 పేజీలు


# నేను పొన్నం కలిసి పనిచేస్తాం





2వ పేజీలో...

- నియోజకవర్గాన్ని అద్భుతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాం
- హుస్నాబాద్‌లో సైనిక్ స్కూల్‌ను ఏర్పాటు
- వందలాది మంది టెన్త్ విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

**చిగురుమామిడి, ప్రభాత వార్త:** కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో తాను రాజకీయాలు చేయబోనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి పనిచేస్తూ హుస్నాబాద్ సహా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఇద్దరం కలిసి హుస్నాబాద్ నియోజకవర్గంలో త్వరలోనే నవోదయ స్కూల్ ను ఏర్పాటు చేసి వచ్చే విద్యా సంవత్సరంలో అడ్మిషన్లు ప్రారంభయ్యేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. మంత్రి పొన్నం ప్లాస్టిక్ ను నిర్మూలించడంలో భాగంగా హుస్నాబాద్‌లో 'స్టీల్ బ్యాంక్' ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.



## పేద ప్రజల సంక్షేమమే
# ప్రభుత్వ లక్ష్యం

### రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్

ప్రభాతవార్త, పెగడపల్లి, : పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని ఫంక్షన్ హాలు లో శనివారం నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను, కళ్యాణ లక్ష్మి చెక్కులను జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి లబ్ధిదారులకు అందజేశారు.

2వ పేజీలో...

# చీర్స్

2 లో..





వసతి గృహాన్ని జరిగిన సంఘటనను ఆరా తీస్తున్న జిల్లా అధికారులు

## పానశాలగా మారిన.. ప్రభుత్వ వసతి గృహం.. హాస్టల్‌లో మద్యం తాగుతూ పోలీసులకు పట్టుబడ్డ విద్యార్థులు

జమ్మికుంటహుజురాబాద్, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం, న్యాయ వ్యవస్థలను అన్ని వర్గాలకు అధునాతన స్థాయిలో అందించాలని కోట్లాది రూపాయలు నిధులు వెచ్చిస్తూ ప్రభుత్వం చేస్తున్న శాస్త్రీయ అభివృద్ధి పనులకు సోషల్ వెల్ఫేర్ అధికార యంత్రాంగం, పట్టింపులేని ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యంతో కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ విద్యాసంస్థలకు చెదలు సోకింది. రెండు రోజుల క్రితం మహత్మజ్యోతి రావుపూలే పాఠశాలలో అనేక మంది విద్యార్థలను ఎలుకలు కొరికి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, మరోపక్క ఎస్సి, బిసి, మైనార్టీ విద్యార్థులకు అత్యున్నత చదువులు చదువులు చదువుకోవడానికి కోట్లాది రూపాయలు వెచ్చిస్తూ, ప్రత్యేక వసతి గృహాలను ఏర్పాటు చేసింది.

# నేను, పొన్నం కలిసి పనిచేస్తాం

### నియోజకవర్గాన్ని అద్భుతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాం

### హుస్నాబాద్‌లో సైనిక్ స్కూల్‌ను ఏర్పాటు

### వందలాది మంది టెన్త్ విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

**చిగురుమామిడి, ప్రభాత వార్త:** కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో తాను రాజకీయాలు చేయబోనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి పనిచేస్తూ హుస్నాబాద్ సహా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఇద్దరం కలిసి హుస్నాబాద్ నియోజకవర్గంలో త్వరలోనే నవోదయ స్కూల్ ను ఏర్పాటు చేసి వచ్చే విద్యా సంవత్సరంలో అడ్మిషన్లు ప్రారంభయ్యేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. మంత్రి పొన్నం ప్లాస్టిక్ ను నిర్మూలించడంలో భాగంగా హుస్నాబాద్ లో 'స్టీల్ బ్యాంక్' ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మోదీ స్పూర్తితో తాను 'మోదీ గిఫ్ట్' పేరుతో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లను అందిస్తుండటం సంతోషంగా ఉందన్నరు. అతి త్వరలోనే నర్సరీ నుండి 6వ తరగతి చదివే విద్యార్థులందరికీ బ్యాగు, స్టీల్ వాటర్ బాటిల్, నోట్ బుక్స్, పెన్ను, పెన్సిల్ తో కలిపి 'మోదీ కిట్స్' ఇవ్వబోతున్నా. ప్రతి ఏరియాలో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తా. "ప్రభుత్వ పాఠశాలల్లో చదవండి. సైకిల్ ను బహుమతిగా పొందండి"అని ఆఫర్ ఇచ్చారు. ఇకపై తాను ఎంపీగా ఉన్నంత కాలం ప్రతి ఏటా ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుకునే విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లను అందజేస్తానని ప్రకటించారు.సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో "మోదీ గిఫ్ట్" పేరుతో ప్రభుత్వ పాఠశాలల్లో టెన్త్ చదివే వందలాది మంది విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు. అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ తోపాటు జిల్లా కలెక్టర్ హైమావతి, అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, స్థానిక ఆర్డీవో, డీఈవో తదితరులు పాల్గొన్నారు. ఈ సదర్భంగా బండి సంజయ్ కుమార్ కు విద్యార్థులు, స్థానిక నాయకులు వినూత్న రీతిలో ఘన స్వాగతం పలికారు. పలువురు విద్యార్థులు బండి సంజయ్ కు ముందస్తుగా రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలపడంతోపాటు రాఖీ కట్టారు. అనంతరం కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూఈ సైకిల్ "మోదీ గిఫ్ట్". ఎన్నికల్లో గెలిపించిన ప్రజలకు ఏదో ఒక మంచి పని చేయాలంటూ ప్రధాని మోదీ సూచన చేసిన మేరకు, వారి స్పూర్తితోనే ఈ సైకిళ్లను పంపిణీ చేస్తున్నా. నాకు పిల్లలకు సైకిళ్లను పంపిణీ చేయాలనే ఆలోచన రావడానికి కారణాలున్నాయి. నిర్మల్ జిల్లాలో ప్రజా సంగ్రామ యాత్ర పేరుతో పాదయాత్ర చేస్తున్నప్పుడు ఓ చెట్టుకింద కూలీలు కూర్చున్నరు. వాళ్ల దగ్గరకు పోతే 'రాజకీయ నాయకులు ఓట్ల కోసమే వస్తారు. ఆ తరువాత రారు"అని బదులిచ్చారు. నేను ఓట్ల కోసం రాలేదు. మీ సమస్యలు తెలుసుకునేదుకు ఇక్కడికి వచ్చాను"అని అనడంతో "మా సంగతి తరువాత అక్కడున్న పూరిగుడెసె చూడండి. అందులో ఒక పిచ్చోడు ఉన్నడు. ముసలామె ఉంది. వాళ్లు కష్టాల్లో ఉన్నారు"అని అక్కడున్న కూలీలు చెప్పడంతో ఆ గుడెసె వద్దకు పోయి ఆ కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్న. ఆ ఇంట్లో ఉన్న పిల్లవాడి పేరు రాంచరణ్. వాస్తవానికి అతను పిచ్చోడు కాదు. అతను స్కూల్ కు వెళ్లడానికి సైకిల్ లేదు. ఫ్రెండ్స్ అంతా స్కూల్ కు సైకిల్ మీద పోతున్నారట. సైకిలిస్తే స్కూల్ కు పోతానన్నడు. వెంటనే అతనికి సైకిల్ ఇప్పించిన. రెండు, మూడేళ్లు స్కూల్ కు వెళ్లిన రాంచరణ్ మళ్లీ ఈ మధ్యనే పరిస్థితి బాగోలేదని స్కూల్ మానేశారని విన్నా. అందుకే వెంటనే మా నాయకులను పంపి వాళ్ల సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలని కోరిన. వాస్తవానికి రాంచరణ్ కు సైకిల్ ఇచ్చిన తరువాత అతని కళ్లల్లో ఆనందం చూసిన తరువాత ప్రభుత్వ స్కూళ్లలో చదివే టెన్త్ విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్ల ఇప్పించాలనే




ఆలోచన వచ్చింది. కరీంనగర్ జిల్లా కలెక్టర్ ప్రతిపాదనతో ఆచరణ రూపంలో పెట్టిన. బాలికలను ఎంకరేజ్ చేస్తే ఏ స్తాయికి వెళతారో ఇక్కడున్న కలెక్టర్, అదనపు కలెక్టర్, ఎస్పీలే నిదర్శనం. విద్యార్థులకు మొట్టమొదటి ఆస్తి సైకిల్. ఆ ఆస్తిని నేను మీకు అందజేస్తున్నా. ఈ సందర్భంగా అందరికీ చెబుతున్నా. ప్రభుత్వ పాఠశాలల్లో చదవండి. సైకిల్ ను బహుమతిగా పొందండి. ఇకపై వచ్చే ఏడాది కూడా ప్రభుత్వ స్కూళ్లలో టెన్త్ చదివే విద్యార్థులందరికీ సైకిళ్లు అందిస్తా. నేను ఎంపీగా ఉన్నంత కాలం టెన్త్ చదువుకునే విద్యార్థులందరికీ సైకిళ్లను పంపిణీ చేస్తా. కష్టపడి చదివితే ఉన్నత స్థాయికి ఎదుగుతారనే దానికి సిద్దిపేట జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, పోలీస్ కమిషనర్ లే నిదర్శనం. టీచర్ నుండి అనేక ఉద్యోగాలు చేస్తూ కలెక్టర్ గా ఎదిగిన హైమావతి పడిన కష్టం మనకు ఆదర్శం. కష్టపడి చదివి ఐఏఎస్, ఐపీఎస్ లుగా ఎంపికైన సిద్దిపేట అదనపు కలెక్టర్, పోలీస్ కమిషనర్ లను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి. చదువుకోసం అంబేద్కర్ పడ్డ కష్టాలు, అవమానాలు అన్నీ ఇన్నీ కావు. వాటిని అధిగమిస్తూ ఏ స్థాయికి ఎదిగారు? తెలుసుకోండి. ఈ దేశానికి రాజ్యాంగాన్ని అందించి దేశ తలరాతను మార్చిన విషయాన్ని తెలుసుకోండి. వారి స్పూర్తితో ఎన్ని కష్టాలు, అవమానాలు ఎదురైనా వాటిని అధిగమిస్తూ బాగా చదువుకుని ఉన్నతస్థాయికి ఎదగాలి. అట్లాగే ప్రతి ఒక్కరూ తమకు చేతనైనంత మేరకు సమాజానికి సాయం చేయాలి. విద్యా రంగ అభివృద్ధికి మోదీ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోంది. ఈ 11 సంవత్సరాల్లో ఒక్క విద్యా రంగానికే దాదాపు 8!!లక్షల కోట్ల రూపాయలకుపైగా ఖర్చు చేశామంటే విద్యా రంగంపై మోదీ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో అర్థం చేసుకోవచ్చు.స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ తన నియోజకవర్గంలో ప్లాస్టిక్ ను నిషేధించాలనే లక్ష్యంతో ప్రతి గ్రామంలో "స్టీల్ బ్యాంక్" ను ఏర్పాటు చేయడం గొప్ప విషయం. మొన్న ఢిల్లీకి మంత్రి పొన్నం నా వద్దకు వచ్చి నవోదయ స్కూల్ ను మంజూరు చేయాలని కోరారు. వచ్చే విద్యా సంవత్సరంలో నవోదయ స్కూల్ మంజూరు చేస్తాం. అట్లాగే ఇద్దరం కలిసి ఈ నియోజకవర్గంలో సైనిక్ స్కూల్ ను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తాం. రాజకీయాలకు అతీతంగా కలిసి పనిచేస్తూ మమ్ముల్ని గెలిపించిన హుస్నాబాద్ సహా కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధికి కృషి చేస్తా. అతి త్వరలో నర్సరీ నుండి 6వ తరగతి చదువుకునే విద్యార్థులందరికీ మోదీ కిట్స్ ఇవ్వబోతున్నా. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడానికి క్రుషి చేస్తా. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు గల్లా ఎగరేసుకునేలా చేస్తా. అందుకోసం స్కూళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తా. నేను ర్యాంకులకు వ్యతిరేకం. నేను కూడా పేదరికంలో పుట్టిన. శిశు మందిర్ లో చదువుకున్నా. సైకిల్ కొనే స్తోమత లేదు. కిరాయికి తీసుకుని సైకిల్ కొనేవాడిని. ఆ బాధ మీకు ఉండకూడదనే ఉద్దేశంతో వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు అందించిన సీఎస్సార్ ఫండ్స్ తో ఈ సైకిళ్లను కొని టెన్త్ చదువుకునే విద్యార్థులకు అందజేస్తున్నా. బాగా చదువుకుని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని కోరుతున్నా. ఈరోజు కార్గిల్ దివస్. కార్గిల్ అమరవీరుల త్యాగాలను కేంద్రం వృథా చేయలేదన్నారు.సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూపిల్లలు తెల్ల పేపర్ లాంటి వాళ్లు.రాగద్వేషాలుండవ్. అట్లాంటి వాళ్లకు మనం ఏం నేర్పిస్తే అది నేర్చుకుంటారని అన్నారు.

# చీర్స్...

**పానశాలగా మారిన.. ప్రభుత్వ వసతి గృహం.. హాస్టల్‌లో మద్యం తాగుతూ పోలీసులకు పట్టుబడ్డ విద్యార్థులు..**

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం, న్యాయ వ్యవస్థలను అన్ని వర్గాలకు అధునాతన స్థాయిలో అందించాలని కోట్లాది రూపాయలు నిధులు వెచ్చిస్తూ ప్రభుత్వం చేస్తున్న శాస్త్రీయ అభివృద్ధి పనులకు సోషల్ వెల్ఫేర్ అధికార యంత్రాంగం, పట్టింపులేని ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యంతో కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ విద్యాసంస్థలకు చెదలు సోకింది. రెండు రోజుల క్రితం మహత్మజ్యోతిరావుపూలే పాఠశాలలో అనేక మంది విద్యార్థలను ఎలుకలు కొరికి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, మరోపక్క ఎస్సి, బిసి, మైనార్టీ విద్యార్థులకు అత్యున్నత చదువులు చదువులు చదువుకోవడానికి కోట్లాది రూపాయలు వెచ్చిస్తూ, ప్రత్యేక వసతి గృహాలను ఏర్పాటు చేసింది. ఈ వసతి గృహాలలో ఇంటర్, డిగ్రీ, పిజీ చదువుతున్న విద్యార్థులు వసతి పొందుతారు. ఇక్కడ అలాంటిదే హుజురాబాద్ పట్టణంలోని బుడగ జంగాల కాలనీలో గల ఎస్సి బాలుర ప్రభుత్వ వసతి గృహాంలో విద్యార్థులు శుక్రవారం రాత్రి మద్యం తాగుతున్నారనే సమాచారం మేరకు హుజురాబాద్ పోలీసులు రాత్రి 9గంటల ప్రాంతంలో బ్లూకోట్ పోలీసులు హాస్టల్‌కు వెళ్లి తనిఖీలు చేయగా, విద్యార్థులు గ్లాస్‌లో మందు పోసుకుని, తాగుతూ అటు ఇటు తిరుగుతున్న దృశ్యాలు ఒక్కసారిగా పోలీసులకు ముచ్చెటములు పుట్టించాయి. పోలీసులు మద్యం సీసాలను, గ్లాస్‌లను వారి గదుల్లో సిగిరేటు డబ్బాలు దర్శనమిచ్చాయని పోలీసులు అవాక్కయ్యారు. పోలీసులు హాస్టల్‌కు వెళ్లిన సమయంలో వార్డెన్‌గానీ, వాచ్‌మెన్‌గానీ ఇతరత్ర సిబ్బందిగానీ ఎవరు లేకపోవడంతో జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారుల నిలువెత్తు నిర్లక్ష్యానికి నిదర్శనమని హుజురాబాద్ పట్టణ ప్రజలు ముక్కున వేలుసుకుంటున్నారు. పోలీసులు విద్యార్థుల వసతి సౌకార్యలపై వారికి ఉన్న సమస్యలపై అడిగి తెలుసుకుని దురవలాట్లపై విద్యార్థులకు హితబోద చేసారు. హాస్టల్‌లో ప్రభుత్వ నిబంధనల ప్రకారంగా 200మంది విద్యార్థులు వసతి పొందాలి. అలాంటిది అధికార యంత్రాంగం సర్కారు సంకల్ప బలానికి బలోపేతం చేయకుండా విధుల్లో నిర్లక్ష్యం చేస్తూ, గాలికి వదిలేయడంతో విద్యబుద్ధులు నేర్చుకుని, వసతి గృహాంలో పౌష్టికాహారం తిని, ఆరోగ్యవంతులైన భారత పౌరులుగా ఎదగవల్సిన విద్యార్థులు అధికారుల నిర్లక్ష్యానికి అరకోర వసతులతో హాస్టల్ గదుల్లో నివసిస్తూ, నాసిరకపు ఆహార పదార్థాలతో పిల్లలకు భోజనాలు పెడుతుండడంతో వారు ఎదగలేక.. ఒదగలేక వారిని పట్టించుకునే నాథుడు లేక డిగ్రీ చదువుతున్న పిల్లలు దురలావాట్లకు లోనుకావడం హుజురాబాద్ పట్టణంలోని విద్యావంతులను, మేధవి వర్గాలను కలవరపెడుతుంది. వసతి గృహాన్ని తనిఖీ చేసిన బ్లూకోట్ పోలీసులు రాజిరెడ్డి, హోం గార్డు రాజ్‌కుమార్‌లు ఈ సంఘటనను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. హాస్టల్‌లో ఉండవల్సిన వార్డెన్ సమయపాలన పాటించడంలేదని, తనకు వీలైనప్పుడు వస్తాడని పలువురు విద్యార్థులు మీడియాకు వెల్లడించారు. వసతి గృహాన్ని పానశాలగా మార్చిన సంఘటనపై చర్యలు తీసుకోవాలని హుజురాబాద్ పట్టణ ప్రజలు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## వసతి గృహాన్ని తనిఖీ చేసిన సోషల్ వెల్ఫేర్ అధికారి నాగులేశ్వర్..

వసతి గృహాంలో జరిగిన దురదృష్టకర సంఘటనను పరిశీలించడానికి శనివారం జిల్లా సోషల్ వెల్ఫేర్ డిప్యూటి డైరెక్టర్ నాగులేశ్వర్, హుజురాబాద్ ఎఎస్‌డబ్ల్యూఓ విజయపాల్‌రెడ్డిలు వసతి గృహాన్ని పరిశీలించి జరిగిన సంఘటనపై విచారణ చేపట్టారు. సంఘటన జరిగిన సమయంలో వార్డెన్ సుమన్ హాస్టల్‌లో లేదని, వాచ్‌మెన్‌లు సైతం లేరని అధికారులు వెల్లడించారు. గత మూడు సంవత్సరాలుగా ఇదే వసతి గృహాంలో డిగ్రీ చదివిన విద్యార్థి జమ్మికుంట పిజీ కళాశాలలో పిజి మొదటి సంవత్సరం జాయిన్ అయి, ఈ హాస్టల్‌లో వసతి తీసుకున్నట్లు వెల్లడైందని విచారణలో తెలిందన్నారు. జరిగిన సంఘటనపై విద్యార్థులను అడిగి తెలుసుకున్న అధికారులు పై అధికారులకు నివేదిక అందజేస్తామని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకుంటామని నాగులేశ్వర్, యం విజయపాల్‌రెడ్డిలు తెలిపారు. హాస్టల్ సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా అధికారి హెచ్చరించారు. విద్యార్థులు ఎదైన సమస్య ఉంటే స్థానిక పోలీసులకుగానీ, అధికారులకు గానీ తెలపాలని విజ్ఞప్తి చేసారు. విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం ఎలాంటి అసాంఘీక కార్యకలాపాలలో పాలు పంచుకోరాదని ఆయన సూచించారు. క్రమశిక్షణలేకుండా మద్యం సేవించిన విద్యార్థిని హాస్టల్ నుండి తొలగించినట్లు జిల్లా అధికారి నాగులేశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ సుమన్ పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్

**ప్రభాతవార్త, పెగడపల్లి, :** పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని ఫంక్షన్ హాలు లో శనివారం నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను, కళ్యాణ లక్ష్మి చెక్కులను జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలోని మండల పరిధిలో రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిర్వహిస్తున్నామని, రేషన్ కార్డు రాని వారు కంగారు పడాల్సిన పని లేదని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని, కార్డు రాని వారు మీసేవాలో కానీ.. లేదంటే ప్రజాపాలనలో మరో సారి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తెలంగాణలో దాదాపు 10 సంవత్సరాల తర్వాత కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసే రేషన్ కార్డులో కొత్త పేర్లను కూడా కలిపేందుకు అవకాశం కల్పించామని తెలిపారు. నూతనంగా దరఖాస్తు చేసుకున్న వారికి దరఖాస్తులు పరిశీలించిన తర్వాత అర్హులైన వారికి మళ్లీ కార్డులు పంపిణీ చేస్తామని వెల్లడించారు. ఇప్పటికే ఎన్నోసార్లు దరఖాస్తు చేసుకున్నప్పటికీ అందని కార్డులు ఇప్పుడు వారి చేతుల్లోకి రానుండటంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ధాన్యం, నిత్యావసర వస్తువులు తక్కువ ధరకు అందించేందుకు ఈ కార్డులు కీలకం కానున్నాయన్నారు.రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ దిశగా చేసిన మరో గొప్ప అవకాశమ న్నారు. రైతులకు రుణమాఫీ, రైతు భరో సా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత కరెంటు, రూపాయలు 500 కి గ్యాస్ సిలిండర్ పథకాలు అమలు చేస్తున్నామని మిగిలిన హామీలను కూడా అమలు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, జగిత్యాల ఆర్డీఓ మధు సుధన్, డి ఆర్ డిఓ రఘువరన్, మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, నందగిరి సహకార సంఘం అధ్యక్షులు కర్ర భాస్కర్ రెడ్డి, తాసిల్దార్ రవీందర్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, నాయకులు తాటిపర్తి శోభా రాణి, ఓరుగాల శ్రీనివాస్, కడారి తిరుపతి, సురకంటి సత్తిరెడ్డి, సింగ సాని స్వామి, పూసల తిరుపతి, సంధి మల్లారెడ్డి, తడగొండ రాజు, చాట్ల విజయభాస్కర్, బండారి శ్రీనివాస్, మందపల్లి అంజయ్య, ఇస్లావత్ రవి నాయక్, చెట్ల కిషన్, దీకొండ మహేందర్, కుంచె రాజేందర్, చాట్ల ప్రశాంత్, మల్యాల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# సిఎం రేవంత్ రెడ్డిపై పోలీస్ స్టేషన్ లో బిఆర్ఎస్ నాయకుల ఫిర్యాదు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో శనివారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని దగ్ధం చేశారు. ఇటీవల కాలంలో తెలంగాణ ప్రజల గొంతుకగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు గురించి ప్రశ్నిస్తూ పార్టీ వీడిన ఎమ్మెల్యేల అనర్హత వేటు విషయంలో బలంగా కొట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను తెలంగాణ ప్రజలకు తెలియజేస్తున్న హుజురాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి మీద ఎన్ని కేసులు పెట్టినా బెదరకుండా తెలంగాణ ప్రజల పక్షాన నిలబడి కొట్లాడుతున్న శాసన సభ్యులు కౌశిక్ రెడ్డి మీద బహిరంగంగా దాడులు చేస్తామని ప్రకటించడం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌశిక్ రెడ్డి ని కించపరుస్తు మాట్లాడడం అప్రజాస్వామికం అని ఈ సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. అలాగే ఇటీవలి కాలంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పై నిరాధారమైన ఆరోపణలు చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కూడా చర్యలు తీసుకోవాలని, కాంగ్రెస్ పార్టీ నాయకత్వం, నాయకులు తమ ఎమ్మెల్యే మీద చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని దహనం చేశారు. అనంతరం జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్, హుజురాబాద్ శాసన సభ్యుల పాడి కౌశిక్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు టంగుటూరి రాజ్ కుమార్, జమ్మికుంట సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్, మాజీ కౌన్సిలర్లు దయ్యాల శ్రీనివాస్, గాజుల భాస్కర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మొలుగు దిలీప్, పర్లపల్లి రమేశ్, భోగం వెంకటేష్, మద్ది సంపత్, రామడుగు రవీందర్ రావు, కొమ్ము నరేశ్, మహ్మద్ జానీ, మహ్మద్ జమీర్, కిషోర్, వార్డ్ అధ్యక్షులు, పార్టీ ముఖ్య శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### హుజురాబాద్‌లో...

మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై అసత్య ఆరోపణలు చేస్తూ ఆయన వ్యక్తిత్వాన్ని కించపరుస్తున్న సిఎం రేవంత్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం హుజురాబాద్ పట్టణంలో బిఆర్ఎస్ నాయకులు హుజురాబాద్ టౌన్ సిఐ కరుణాకర్ కు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజకీయ విమర్శలు చేయడం వేరు, వ్యక్తిత్వాన్ని తగ్గిస్తూ అవమానపరుస్తూ సిఎం రేవంత్ రెడ్డి ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తున్నాడని అన్నారు. మహిళల ఆత్మగౌరవాన్ని కూడా కించపరుస్తున్నాడని అన్నారు. ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రి హోదాలో ఉన్న సిఎం రేవంత్ రెడ్డి ఆయన స్థాయికి తగ్గి ఇష్టం వచ్చిన రీతిలో కేటీఆర్ పై ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఇలాంటి ఆరోపణలు చేయడం సిఎం రేవంత్ రెడ్డి మానుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ కొండాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు ప్రతాప తిరుమల్ రెడ్డి, ముత్యం రాజు, ముక్క రమేష్, కుమారస్వామి, ఉమామహేశ్వర్, నాయకులు గందె శ్రీనివాస్, నరేష్, కృష్ణ, కుమార్, ఇమ్రాన్, కమలాకర్ గౌడ్, రోష్నిదర్, డిష్ రమేష్, లక్ష్మణమూర్తి, రమేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### ఉమ్మడి మేడిపల్లి మండలంలో
# గంజాయి పట్టివేత

భీమారం, ప్రభాతవార్త :

మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని భీమారం మండలం భీమారం గ్రామ శివారులో శనివారం గంజాయి పట్టుకున్నట్లు మేడిపల్లి ఎస్సై ఎం. శ్రీధర్ రెడ్డి తెలిపారు. భీమారం గ్రామ శివారులో బీహార్ కు చెందిన ఇద్దరు వ్యక్తులు బలరాం, దిల్కుష్ లు అనుమానంగా కనిపించగా వారిని తనిఖీ చేయగా వారి వద్ద 60 గ్రాముల గంజాయి దొరికిందని అట్టి వ్యక్తులను పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. గంజాయి గురించి ఎలాంటి సమాచారం ఉన్నా పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు.గంజాయి కలిగి ఉన్నా, విక్రయించినా, సరఫరా చేసినా, వారికి సహకరించినా చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని ఎస్సై శ్రీధర్ రెడ్డి హెచ్చరించారు.

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

మానకొండూర్,ప్రభాతవార్త :

మండల పరిధిలోని కొండపలకల గ్రామంలో కరివేద సంపత్ రెడ్డి(49) అనే రైతు అప్పుల బాధతో మనస్థాపానికి గురై ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన్నట్లు శనివారం తెలిపారు. మానకొండూరు సిఐ సంజీవ్ తెలిపిన వివరాల ప్రకారం.. కొండపలకల గ్రామానికి చెందిన కరివేద సంపత్ రెడ్డి అనే రైతు తన కూతురు పెళ్లి కోసం అప్పు చేశారు. చేసిన అప్పు తీర్చలేక మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన్న ట్లు తెలిపారు. గ్రామస్తుల సమాచారం మేరకు పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. మృతుడి కుమారుడు రమణారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సిఐ తెలిపారు.

## భరోసా భరోసా సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలి
### -జిల్లా ఎస్పి అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

లైంగిక వేధింపులు, గృహహింసకు, అత్యాచ్నార కు గురైన బాధితులకు న్యాయ, వైద్య, మరియు సైకాలజికల్ సపోర్టు వంటి సేవలు ఒకే దగ్గర అందించాలన్న సంకల్పంతో భరోసా కేంద్రాని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ తెలిపారు. శనివారం జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయం లో భరోసా సెంటర్ యొక్క పని తీరు మరయు బాదిత మహిళలకు అందుతున్న సేవల గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా లైంగిక, భౌతిక దాడులకు గురైన బాధితులకు భరోసా సెంటర్ లో కల్పించే న్యాయ సలహాలు,సైకలాజికల్ కౌన్సెలింగ్, వైద్య పరంగా తీసుకుంటున్న చర్యలు,మహిళల వేధింపులపై నమోదు అవుతున్న కేసుల వివరాలు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు.పొక్సో, అత్యాచారా కేసులలో బాధితులను హక్కున చేర్చుకొని, వారిలో ధైర్యాన్ని నింపి, వారి సమస్యకు సత్వర పరిష్కారం దిశగా అన్నిరకాల సేవలను భరోసా సెంటర్ నందు అందించాలని అన్నారు. డ్యూటీ పరంగా ఎలాంటి సమస్యలున్న మా దృష్టికి తీసుకురావాలని, ఒక్కొక్క విభాగానికి చెందిన సిబ్బంది అందిస్తున్న సేవలను వివరంగా అడిగి తెలుసుకొని, తగు సలహాలు సూచనలు చేశారు.భరోసా సిబ్బందిని ఉద్దేశించి ఎస్పి మాట్లాడుతూ బాధితులకు న్యాయం అందించడంలో ఎలాంటి అలసత్వం చూపరాదని, రాత్రి పగలు అని తేడా లేకుండా ఎళ్లవేలలా పిల్లల, మహిళల రక్షణకు అందుబాటులో ఉండాలని సూచించారు. బాధితులకు ఎలాంటి అసౌకర్యం కలగనీయకుండా అన్ని శాఖల అధికారులతో కో ఆర్డినేషన్ తో విధులు నిర్వహించాలని అన్నారు. భరోసా సెంటర్ సేవల గురించి జిల్లాలో విద్యార్థులకు, మహిళలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించలని భరోసా సెంటర్ సిబ్బందికి సూచించారు.జిల్లాలో భరోసా సెంటర్ ప్రారంభమైన నాటి నుండి సత్ ఫలితాలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న భరోసా సిబ్బందిని ఎస్పీ అభినందించారు.ఈ సమీక్ష సమావేశం లో సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, భరోసా సెంటర్ కోఆర్డినేటర్ అనూష ,లీగల్ అడ్వయిజర్ మోనిక,భరోసా సిబ్బంది సుజాత ,ప్రతిబా, సునీత, లక్షీ ్మ పాల్గొన్నారు.

## పొత్కపల్లి పోలీస్‌స్టేషన్ లో ఓపెన్ హౌజ్

ఓదెల ప్రభాతవార





ఓదెల మండలంలోని పోత్కపల్లి పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఓపెన్ హౌజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్ఐ దీకొండ రమేష్ విద్యార్థులకు పోలీస్‌స్టేషన్‌లో ఉండే రిసెప్షన్ వ్యవస్థ, కేసు డైరీలు, స్టేషన్‌లో ఉపయోగించే ఆయుధాలు, విధులు, షీటీమ్స్, గంజాయి వలన అనర్ధాలపై, సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు ఈ సందర్బంగా ఎస్ఐ రమేష్ విద్యార్థులకు పోలీస్‌స్టేషన్ నిర్వహణ, నేరాలు నియంత్రణ, ట్రాఫిక్ నిబంధనలు, దొంగతనాల్లో శిక్షలు, శాంతి భద్రతలు పరిరక్షణపై పోలీసుల విధులు, ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ నెట్‌వర్క్ సిస్టమ్, పోలీస్ కంట్రోల్ రూమ్ పరికరాలు, కమ్యూనికేషన్ మ్యాన్ ప్యాక్ సెట్‌లు, ఆయుధాలు, చట్టాలపై అవగాహన కల్పించారు యువత గంజాయి, మాదక ద్రవ్యాలకు బానిసకావడం వల్ల జీవితాలు నాశనమైపోతాయని, మత్తు పదార్థాల జోలికి పోవద్దని, వాటి వల్ల కలిగే నష్టం గురించి విద్యార్థులకు వివరించారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ వై రమేష్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలి
### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

జూలపల్లి,ప్రభాతవార్త:





జూలపల్లి మండల కేంద్రంలో శనివారం విస్తృతంగా పర్యటించి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల,జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,తహసిల్దార్ కార్యాలయం, ఎంపిడిఓ కార్యాలయాల ను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ మండలంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులు త్వరగా గ్రౌండ్ చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ సంబంధించిన యాప్ లో వివరాల నమోదు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.మండలంలోని ప్రతి గ్రామంలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా జరగాలని ఆదేశించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సబ్ సెంటర్ నిర్మాణ పనులు ప్రారంభించాలని అన్నారు.సీజనల్ వ్యాధుల వ్యాప్తి జరగకుండా జాగ్రత్తలు పాటించాలని,వ్యాధి గ్రస్తులైన ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలను అందించాలని కలెక్టర్ వైద్య అధికారిని ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పీడి హౌసింగ్ రాజేశ్వర్,జూలపల్లి ఎంపీడీవో పద్మజ,తహసిల్దార్ స్వర్ణ,మండల పంచాయతీ అధికారి అనిల్ రెడ్డి,పంచాయతీరాజ్ ఏఈ రాజశేఖర్,ఏఈ హౌసింగ్ నవ్య,మండల విద్యాశాఖ అధికారి సరస్వతి,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లారీకి విద్యుత్ తీగలు తగిలి ఒకరు మృతి

మల్యాల, ప్రభాతవార్త




మల్యాల మండలం రాంపూర్ గ్రామంలో శనివారం లారీలో కట్టెలు లోడు చేసుకొని వస్తున్న సమయంలో లారీకి విద్యుత్తు తీగలు తగిలి లారీకి కరెంట్ షాక్ రావడంతో కూలి పనికి వెళ్లిన పారకొండ రమేష్ అనే వ్యక్తి అక్కడికక్కడ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు, లారీ డ్రైవర్ లారీలో అధిక లోడుతో పాటు నిరక్ష ్యంగా నడపడం వల్ల గ్రామ శివారులో 11 కెవి విద్యుత్ తీగలను తాక డం వల్ల డ్రైవర్ తన డోరు తెలుసుకొని దూకినట్లు, లారీ క్యాబిన్ లో ఉన్న కూలి రమేష్ కిందికి దిగుతుండగా వర్షం వల్ల కరెంట్ షాక్ తగిలి చనిపోయినట్లు మృతుడి భార్య లక్షి ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ మహమ్మద్ అబ్దుల్ పైసల్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మల్యాలఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు,

# అంకురం కార్యక్రమంపై విద్యార్థులకు అవగాహన



**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**
జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో మహిళా సాధికారత బృందం నిర్వహిస్తున్న భేటీ బచావో భేటీ పడావో పేర అంకురం కార్యక్రమంలో భాగంగా భాగంగా ప్రభుత్వ మహిళ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ సాధికారత కేంద్రం బృందం మాట్లాడుతూ లింగ సమానత్వం, లింగ వివక్షత గురించి, మగ పిల్లలకి లింగ సమానత్వం యొక్క ప్రాముఖ్యత గురించి, పని ప్రదేశంలో లైంగిక వేధింపుల చట్టం 2013 , మానసిక ఆరోగ్యం గురించి, చదువులలో అధిక ఒత్తిడిని ఎలా జయించాలి అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఋతు పరిశుభ్రత పై అవగాహన , భేటీ బచావో భేటీ పడావో, ప్రతి బాలికను చదివించాలని విద్య తోనే మహిళా సాధికారత సాధ్యమని పేర్కొన్నారు. ఆడపిల్లలకి ఉన్నత విద్యా చదివించడం వల్ల కలిగే ప్రయోజనాలు, ఆడపిల్లల పైన వివక్షత, ఆడపిల్లల యొక్క ప్రాముఖ్యత, చదివించాలి అనే అంశాలను హక్కులు చట్టాల గురించి కూడా వివరించారు. ఈ కార్యక్రమంలోకళాశాల సిబ్బంది, జిల్లా మహిళా సాధికారత కేంద్ర బృందం, జెండర్ స్పెషలిస్ట్ స్వప్న, గౌతమి, సఖి కేంద్ర బృందం కౌన్సిలర్ గౌతమి, తేజస్ ఫౌండేషన్ మెంబర్ రాధ , విద్యార్థులు పాల్గొన్నారు

# కోరుట్ల పట్టణంలోని త్రిశక్తి మాత ఆలయంలో లక్ష పుష్పార్చన...



**కోరుట్ల, ప్రభాతవార్త :**
కోరుట్ల పట్టణంలోని ఝాన్సీ రోడ్ లో గల గణేశ నవదుర్గా మండలి ఆధ్వర్యంలో శ్రీ త్రిశక్తి మాత ఆలయంలో శుక్రవారం రాత్రి శ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భంగా లక్ష పుష్పార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని, అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం లక్ష పుష్పార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. గణేశ నవదుర్గా మండలి అధ్యక్షులు కటుకం గణేష్ మాట్లాడుతూ శ్రావణమాసం మహిళలకు అతి పవిత్రమైన మాసంగా పిలవబడుతుందని, అందులో భాగంగానే శ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భంగా ఆలయంలో లలిత సహస్రనామ పారాయణం నిర్వహించి, అనంతరం లక్ష పుష్పార్చన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.దేవతలకు అత్యంత ప్రీతికరమైన మాసమని లక్ష్మీ ్మదేవి ఎంతో ఇష్టమైన ఈ మాసంలో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం దీపారాధన చేయడం వల్ల దీర్ఘ సుమంగళి ప్రాప్తంతో పాటు అష్ట ఐశ్వర్యాలు కలుగుతాయని, పెద్దగా ఉవాచ తిథితో కూడా సంబంధం లేకుండా అష్టమి, నవమి, అమావాస్య రోజుల్లో కూడా పూజలు, పండుగలు చేసే మాసం ఈ శ్రావణమాసం అన్నారు. అత్యంత శుభప్రదమైన మాసంగా భావిస్తారని, ఈ శ్రావణమాసంలో శివకేశవులను నిష్ఠతో అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తారన్నారు.శ్రావణ సోమవారం, శ్రావణ మంగళవారం, శ్రావణ శుక్రవారం, శ్రావణ శనివారం ఇలా ఈ మాసంలో ప్రతిరోజు విశిష్టతతో కూడుకున్నదేనని,ఈ మాసంలో చేసే పూజలు విశేషమైన ఫలితాలు ఇస్తాయని భక్తుల నమ్మకమన్నారు. ఈ శ్రావణమాసంలోనే వ్రతాలు, నోములు, ఉపవాసాలు పూజలు ఆచరిస్తారని, ఈ మాసాన్ని ఆధ్యాత్మిక మాసం అని కూడా అంటారని వివరించారు ఆలయానికి విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గా మండలిప్రధాన కార్యదర్శి గజ్జెల శంకర్, కోశాధికారి అడువాల ప్రభాకర్, సభ్యులు గాజుల రమేష్, లక్కంపల్లి విజయ్, చింతకింది సత్యనారాయణ, కార్తీక్, ఆలయ అర్చకులు శివ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వన మహోత్సవం

**కోరుట్ల, ప్రభాతవార్త :**



పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో 50 రకాల పూల, పండ్ల మొక్కల ను నాటారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఇమ్రాన్ ఖాన్ ఎన్ఎస్ఎస్ పిఓ గంగా ప్రసాద్, అధ్యాపకులు నటరాజన్, హబీబ్, శ్రీనివాస్, వంశీ, శిరీష్, ప్రశాంత్, ఫాతిమా, షేక్ ఫాతిమా, నవీన, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

## వరల్డ్ నో టొబాకో డే సందర్భంగా గడి విద్యార్థులచే ర్యాలీ

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



మత్తు పదార్థాలకు దూరంగా యువత ఉండాలని ఎస్సారెస్పీ క్యాంపు గడి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు అన్నారు. పాఠశాల విద్యా ర్థులు నషాముక్తభారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మత్తు పదార్థాల దుర్వినియోగం,అక్రమ రవాణా అడ్డుకట్ట పట్ల సమాజంలో విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావడానికి మత్తు పదార్థాల దుర్వినియోగం ద్వారా వచ్చే ప్రమాదాల పట్ల జాగ్రత్త తీసుకునేందుకు సమాజంలో బాధ్యతగా వ్యవహరించేందుకు పాఠశాలలో ధ స్కూల్ ఛాలెంజ్ పోటీలో భాగంగా విద్యార్థులచే ర్యాలీ, పోస్టర్ తయారీ, నినాదాలు,నాటిక లాంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పూర్ణ చందర్, సురేందర్, రాజ్ కుమార్, సురేఖ, ధన లక్ష్మి ్మ, సుమలత, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్ఐఎస్ పూర్తి చేసిన వ్యాయామ ఉపాధ్యాయుడు

**భీమారం, ప్రభాతవార్త :**
భీమారం మండల కేంద్రంలో గల ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న పోరుమల్ల కి చెందిన పెసరి తిరుమలేశ్ ఆసియాలోనే అతి పెద్ద స్పోర్ట్స్ ఇన్స్టిట్యూట్ స్పోర్ట్స్ మక్కా ఆఫ్ ఇండియాగా పిలిచే పాటియాలా (పంజాబ్) లోని నేతాజీ సుభాష్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్ లో హ్యాండ్ బాల్ విభాగంలో ఎన్ఎస్ఐ కోర్సు పూర్తి చేశాడు. ఈ సందర్భంగా తిరుమలేశ్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు జవ్వాజి అశోక్, ఉపాధ్యాయులు సదుల ప్రసాద్,



నరుకుల శ్రీధర్, నజీమా సాహెబా, ఎండి అఫ్సర్, కొప్పుల నరేందర్, కొక్కుల జయశ్రీ, నాగమల్ల రమేష్, మిన్నేని నీలిమ, చెరుకు సంధ్యా రాణి, ఎస్తేరు రాణీ, నవ్య, గ్రామ పెద్దలు అభినందించారు.

# కోరుట్ల వార్త

## వర్షాకాలం దృష్ట్యా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

**-మున్సిపల్ కమిషనర్ రవీందర్**

**కోరుట్ల, ప్రభాతవార్త :**



తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల ప్రణాళిక లో భాగంగా శనివారం మున్సిపల్ కమిషనర్ రవీందర్ వర్షాకాలం దృష్ట్యా పలువార్డులలో శిథిలావస్థలో ఉన్న భవనాలను గుర్తించి అందులో ఉన్న వారిని వెంటనే ఖాళీ చేయించారు. రిపేరు చేసుకోనవలసినదిగా లేదా కూల్చి వేసుకోవాలని కోరారు. ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టము జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. కోరుట్ల మున్సిపాలిటీ లో శిథిలావస్థలో ఉన్న భవనాలను వెంటనే ఖాళీ చేయాలన్నారు. అనంతరం పలువురికి నోటీసులు జారీ చేశారు. కమిషనర్ వెంట డిఈఈ, టిపిఓ, మున్సిపల్ సిబ్బంది తదితరులున్నారు.

## ఎమ్మెస్సార్ సతీమణికి ఘన నివాళులు అర్పించిన జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల, ప్రభాతవార్త :**



అఖిల భారత కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి మాజీ పిసిసి అధ్యక్షుడు మాజీ మంత్రి మెన్నేని సత్యనారాయణ రావు సతీమణి సుగుణ ఇటీవల మృతిచెందారు. హైదరాబాదులో నిర్వహించిన ద్వాదశ దినకర్మలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఎమ్మెస్సార్ కుమారుడు రంగారావు తదితర కుటుంబ సభ్యులను జువ్వాడి కృష్ణారావు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## బీసీ కులగణన లెక్కలు ప్రచురణ చేయాలి

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**
బీసీ గణన లెక్కలు గ్రామ, మండల, జిల్లాల వారీగా ప్రచురణ



చేయాలని మండలంలోని కల్లూరు గ్రామ మాజీ సర్పంచ్ వనతడుపుల అంజయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన బీసీ రిజర్వేషన్ల రగడ దేశ రాజధాని వరకు తీసుకువెళ్లిన బిజెపి, కాంగ్రెస్ నాయకులు ఇటీవల ఎంతో ప్రతిష్టాత్మకంగా బీసీ గణన లెక్కలను గ్రామ, మండల వారీగా ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేశామని చెప్పిన కాంగ్రెస్ పెద్దలు వాటిని ప్రచురణ చేసి ప్రజల విశ్వాసం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజనర్సయ్య, ముత్తయ్య, చెప్పాల నరసయ్య తదితరులు పాల్గొన్నారు. .

# నీచపు ఆరోపణలు వద్దు.. అధారాలు ముందు చూపెట్టు..

## ఒడితల ప్రణవ్ డిమాండ్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:



రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా హుజురాబాద్ బిఆర్ఎస్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి తన స్థాయిని మించిన నీచపు అరోపణలు చేస్తూ, పబ్బం గడుపుకుంటున్నాడని, అరోపణలు వద్దు.. ఆధారాలు చూపెట్టు అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై శనివారం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ నిప్పులు చెరిగారు. హుజురాబాద్ నియోజకవర్గంలో విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నేత ప్రణవ్ మాట్లాడుతూ ఎప్పుడు అసందర్భంగా, అనాలోచితంగా పెద్దలపై మాటలు జారుతూ, సోషల్ మీడియాలో ప్రచారం చేసుకుంటున్న ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇప్పటికైన నీ పద్దతులు మార్చుకోకపోతే నీ పేరు కచరా రెడ్డిగా నామకరణం చేస్తామని కాంగ్రెస్ నేత ప్రణవ్ హెచ్చరించారు. ఎన్నికల సమయంలో మహిళలను అడ్డుపెట్టుకుని గెలిచిన కౌశిక్‌రెడ్డి ఇప్పుడు అదే మహిళల పట్ల అనుచితమైన వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో సకాలంలో వర్షాలు కురువక, బావులు వద్ద మాత్రమే వరినాట్లు పడగా, చెరువుల కింద, కుంటల కింద వాగులు, కాల్వల కింద వరినార్లు ముదిరిపోయి, నీళ్ల లేక రైతులు తల్లడిల్లుతుంటే నియోజకవర్గాన్ని వదిలిపెట్టి హైద్రాబాద్‌లో ఏం పనిచేస్తున్నావని ప్రణవ్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిని ప్రశ్నించారు. ఒకస్థాయి పెద్దలపై అరోపణలు చేసేముందు నీ దగ్గర ఆధారాలు పెట్టుకుని ముందుకు రావాలన్నారు. బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తూ, రాష్ట్రంలో హుజురాబాద్ పరువు తీస్తున్నావని ప్రణవ్ బాబు ఆవేదన వ్యక్తం చేసారు. హద్దులు దాటి ప్రవర్తిస్తే.. ఊరుకోమని హుజురాబాద్ నియోజకవర్గాన్ని గాలికి వదిలేసి, నిత్యం మీడియాలో కనిపించేందుకు చౌకబారు ప్రయత్నాలు మంచివి కాదని ప్రణవ్ హితవు పలికారు. గతంలో కౌశిక్‌రెడ్డి చేసిన తప్పుడు పనులకు పోలీస్ స్టేషన్‌లలో కేసులు నమోదు అయ్యాయని, కాంగ్రెస్ నేతలు ఆధారాలతో నిలదీసినప్పటికి ఆయనలో మార్పు రాలేదన్నారు. ఫోన్ ట్యాపింగ్ సూత్రదారులు, పాత్రదారులు బిఆర్ఎస్ నాయకులేనని, ఒకసారి మీ చరిత్ర తిరిగేసుకోండి అని ప్రణవ్ అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి నీచ చరిత్రకు నిలువుటద్దంగా మారుతున్నారని ప్రణవ్ దుయ్యబట్టారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రులపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనెక్కి తీసుకోవాలని, బేషరతుగా క్షమాపణ చెప్పాలని లేనియెడల తీవ్ర పరిణామాలు ఎదుర్కొవల్సి వస్తుందని ఒడితల ప్రణవ్ హెచ్చరించారు.

## సామాజిక తనిఖీ ప్రజావేదిక

బీర్ పూర్ ప్రభాత వార్త.





జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లో మండల పంచాయతీ అధికారి కార్యాలయంలో శనివారం రోజు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నాలుగో విడత సామాజిక తనిఖీ కార్యక్రమం ప్రజావేదిక నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాలలో జరిగిన పనులలోని అవకతవకలకు సంబంధించిన విషయాలను గత వారం రోజులుగా అధికారుల బృందం విస్తృతంగా తనిఖీ చేసి గ్రామాలలో జరిగిన తప్పులను గుర్తించారని వాటికి సంబంధించి 202425 సంవత్సరంలో జరిగిన పనులలో జరిగిన పొరపాట్లకు మొత్తంగా 27,425 రూపాయలు జరిమానా విధించడం జరిగినదని, అందులో నుండి ఫీల్డ్ అసిస్టెంట్లకు 3458 రూపాయలు, పంచాయతీ కార్యదర్శులకు 21285 తియేలకు 1432 రూపాయలు, సిఓలకి 125 రూపాయలు జరిమానా విధించినట్టు ఎంపీడీవో భీమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ప్రాజెక్టు అధికారి మదన్మోహన్, జిల్లా అంబుడ్స్ మ్యాన్ కృష్ణారెడ్డి, జిల్లా అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి దేవేందర్, ఎస్ఆర్పి ప్రదీప్, ఎంపీడీవోలు కే.భీమేష్, పి.లచ్చాలు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, సామాజికత్తానికి సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి

నెక్కొండ, జూలై 26, ప్రభాతవార్త

నెక్కొండ మండల కేంద్రంలోని రామాలయం బీసీకాలనీలో కంగ్రెస్ మైనార్టీ నాయకుడు షేక్ పాషా అనారోగ్యంతో మృతిచెందగా టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి శనివారం పరామర్శించి నివాళ్లర్పించారు.

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి మాజీ మంత్రి తాటి పర్తి జీవన్ రెడ్డి

సారంగాపూర్ ప్రభాత వార్త:



మండలం లో ని ఉమ్మడి రేచపల్లి గ్రామం లో పలువురు మృతి చెందాగా వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి వర్యులు తాటి పర్తి జీవన్ రెడ్డి శనివారం పరామర్శించారు, వారి కి ప్రగాఢ సానుభూతి తెలిపారు లచ్చా నాయక్ తండా కు చెందిన కొత్తపల్లి రవీందర్ మరణించగా వారి భౌతిక ఖాయానికి నివాళులు అర్పించారు, మ్యాడారము తండా గ్రామానికి చెందిన పాక్స్ డైరెక్టర్ శంకర్ ఇటీవల మరణించగా వారి కుటంబ సభ్యులను పరామర్శించారు రేచపల్లి గ్రామం లో ఇటీవల తునికి శంకరయ్య, తమ్మ సారావ్వ మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు వారి వెంట కాంగ్రెస్ అధ్యక్షులు మండల కొంద్ర రామచంద్ర రెడ్డి, ,మాజీ జెడ్పిటిసి సభ్యురాలు భూక్య సరళ సురేందర్ నాయక్,మాజీ ఎంపిటిసి ఎండి ఇబ్రహీం,మాజీ సర్పంచ్ మోత్కూరు ప్రసాద్ గౌడ్, బోడుగం తిరుపతిరెడ్డి,కర్ణం నరసింహ రెడ్డి, కాసర్ల వెంకన్న ఆసాది హరీష్, రంగు శంకర్ భూక్య పురుషోత్తం, ప్రభాకర్ భూక్యా రమేష్ బాస మల్లన్న సన్నీ,సుబ్రహ్మణ్యం, బేరా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరె హక్కుల సాధన కోసం చలో ఢిల్లీ

### జిల్లా అధ్యక్షురాలు బూర్గుల ప్రమదాదేవి

రేగొండ జూలై 26 ప్రభాతవార్త:

ఆరె కులాల హక్కుల సాధన కోసం చేపట్టిన 30 చలో ఢిల్లీ కార్యక్రమాన్ని ఆరెకుల బంధువులు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని రాష్ట్ర ఆరెకుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షురాలు బూర్గుల ప్రముదాదేవి పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షురాలు బూర్గుల ప్రమదాదేవి ఈ మేరకు శుక్రవారం మండలంలో పర్యటిస్తూ ఆరె బంధువులను కుటుంబ సభ్యులను కలిసి ఢిల్లీ పర్యటనకు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. గత కొన్ని ల నుంచి ఆరెకుల ఓ బి సి సర్టిఫికెట్ లేక కేంద్ర రాష్ట్ర ఉద్యోగాలతో పాటు ఎన్నో సంక్షేమ పథకాలకు నోచుకోలేక పోయామని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని ఐఐటి, రైల్వే, విద్యా అవకాశాలను కోల్పోతున్న నేపథ్యంలో ఆరాకుల సాధన కోసం ఈనెల 30న ఢిల్లీలోని కాన్సిట్యూషన్ క్లబ్ లో సాయంత్రం 4 గంటలకు.. ఆరె కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థుల భవిష్యత్తుకు.. ఓ బి సి అవగాహన సెమినార్ ను నిర్వహించడం జరుగుతుందన్నారు.చలో ఢిల్లీ కార్యక్రమా విజయవంతం ప్రతి ఆరె కుటుంబం నుంచి ఒకరి చొప్పున వందలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షురాలు ప్రమదాదేవి కోరారు.

# జగిత్యాల వార్త



## ప్రాథమిక పాఠశాల పున ప్రారంభం

### హాజరైన ఎమ్మెల్యే సంజయ్ కుమార్,డీఈఓ రాము

బీర్ పూర్ ప్రభాతవార్త





జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలో చిత్రవేణి గూడెం లో ప్రాథమిక పాఠశాలను జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మరియు జిల్లా విద్యాధికారి రాము పున ప్రారంభించరు. మారుమూల పల్లె గ్రామమైన గూడెంలో పిల్లలందరికీ మంచి విద్యను అందించాలని ఉద్దేశంతో అందరికీ అందుబాటులో ఉండే విధంగా ప్రాథమిక పాఠశాలను పునః ప్రారంభించినట్లు తెలిపారు.అలాగేప్రాథమిక స్థాయి కాంప్లెక్స్ సమావేశాలు తుంగూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుపగా ప్రాథమిక,ఉన్నత ప్రాథమిక ఉపాధ్యాయులకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాము పాల్గొన్నారని మండల విద్యాధికారి నాగభూషణం తెలిపారు. ఈ సందర్భంగా విద్యాధికారి మాట్లాడుతూ గ్రంథాలయం ఆవశ్య కతను వివరిస్తూ పిల్లలను గ్రంథాలయమును వాడుతూ మంచి విషయాలు నేర్చుకోవాలని అందుకు తగిన విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాధికారి ఉపాధ్యాయులకు దిశా నిర్దేశం చేశారు. అలాగే బీర్పూర్ మండలంలో నూతనంగా ఏర్పాటు చేయబడిన కేజీబీవీ పాఠశాలను సందర్శించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి, మండల పరిషత్ అధికారి,జిల్లా విద్యాశాఖ అధికారి, మండల విద్యాధికారి, ఇతర ప్రజా ప్రతినిధులు, తుంగూరు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు భాస్కర్ రెడ్డి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

## కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి దేవాలయంలో అర్చకుడిగా జగిత్యాల అర్చకుడు రావుల రాజ్ కుమార్

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి దేవాలయంలో అర్చక పోస్టుల నియామకంలో జగిత్యాలకు చెందిన రావుల రాజ్ కుమార్ శర్మ రాత మరియు మోఖిక పరీక్షలో ఉత్తీర్ణుడు అయినాడు. ఈ నేపథ్యంలో జగిత్యాల అ ఖిల బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు, కార్యవర్గం, అర్చక సేవా సంఘం అధ్యక్షులు, కార్యవర్గం ,సంఘ సభాపతి, హరిహరాలయ అధ్యక్షులు, కార్యవర్గం, పట్టణ పురోహితులు హర్షం వ్యక్తం చేసి రాజ్ కుమార్ శర్మను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు .హైదరాబాదులోని దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ కార్యాలయంలో ఈనెల 22న ఎంపిక కమిటీ సమక్షంలో రాత మరియు మోఖిక పరీక్షలు నిర్వహించారు. రాజ్ కుమార్ శర్మతో పాటు మరో నలుగురు అర్చకులు నియమించబడ్డారు.

# నేడు కార్గిల్ విజయ దినోత్సవం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



భారత సరిహద్దుల వద్ద వాస్తవాధీన రేఖను దాటి, మన దేశంలోకి అక్రమంగా ప్రవేశించిన పాకిస్థాన్ సైన్యాన్నిసుమారు 80 రోజుల విరోచిత పోరాటంతో తరిమికొట్టి1999 జూలై 26న ఆపరేషన్ విజయ్ విజయవంతంగా పూర్తి చేసిన భారత సైనికులకు వందనాలు తెలుపుతూ కార్గిల్ చౌరస్తా వద్ద అమరులైన సైనికులకు కొవ్వొత్తులతో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కార్గిల్ యుద్ధంలో ప్రాణాలను అర్పించిన 527 మంది వీర సైనికులకు నివాళి అర్పించివారి ధైర్యం, సాహసం, త్యాగం భారతదేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతుందని, వారి త్యాగాలకు యావత్ భారతదేశం పాదాభి వందనాలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సుధవేని మహేష్ ప్రధాన కార్యదర్శులు చెట్లపెల్లి సాగర్ ఎర్ర రాజేందర్, తాజా మాజీ కౌన్సిలర్లు మాడవేణి నరేష్, పెండెం గణేష్, సీనియర్ నాయకులు రాచమడుగు శ్రీనివాసరావు, గిన్నెల శ్రీకాంత్, ఉపాధ్యక్షులు ఉరుమాండ్ల బ్రమ్మం, కముటం ఉదయ్, ఆది పల్లి మహేష్ గౌడ్,తోట రాజేశం, ముల్క ఆంజనేయులు, కిషన్ మోర్చా అధ్యక్షులు నారాయణరెడ్డి, కార్యదర్శులు మ్యకల గణేష్, చేట్టిపల్లి ఒం ప్రకాష్, బీజేవైఎం నాయకులు అందుర్తి రమేష్, పంబాల అజయ్, సంకు రమేష్, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ క్యాంపులను వినియోగించుకోవాలి

మేడిపల్లి, ప్రభాతవార్త :



జిల్లా వైద్య శాఖ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని పల్లె దావఖానా లో శనివారం రోజు హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎం హెచ్ఓ శ్రీనివాస్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకో వాలని, లేకుంటే వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. ఉచిత సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేశారు. అవసరం వున్నవారికి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా ఉద్యోగుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరిన టిజిఐజెఏసి జిల్లా ఛైర్మన్..శనివారం హైదరాబాద్ లోని టీఎన్జీవో కేంద్ర సంఘం కార్యాలయంలో టిజిఐజెఏసి రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ మరియు రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్ రావు గార్ల ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం లో టిజిఐజెఏసి జగిత్యాల జిల్లా చైర్మన్ మిర్యాల నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల, ఉపాధ్యాయుల, పెన్షనర్లకు సంబంధించిన సమస్యలైన పెండింగ్ బిల్లుల మంజూరు, ఇహెచ్ఎస్ అమలు, సిపిఎస్ రద్దు, నూతన పిఆర్సి మంజూరు, వివిధ శాఖలలో పదోన్నతులు మరియు జిల్లాలోని ఉద్యోగుల ఇతర సమస్యల గురించి రాష్ట్ర నాయకులకు వివరించి త్వరగా పరిష్కారమయ్యేలా చూడాలని కోరినారు. వారి వెంట టిఎన్జీఓ జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి, నాయకులు రవిచంద్ర, రవీందర్ పాల్గొన్నారు.



### చట్టాలపై ప్రతి ఒక్కరూ

# అవగాహన పెంచుకోవాలి

-మెట్పల్లి సీనియర్ సివిల్ జడ్జ్ నాగేశ్వరరావు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని మెట్పల్లి సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వరరావు అన్నారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం కళాశాల విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. ఎంతో కష్టనష్టాలకు ఓర్చి చదివిస్తున్న ఆ తల్లిదండ్రుల కలలను సాకారం చేయవలసిన బాధ్యత మీపై ఉందని విద్యార్థులకు గుర్తు చేశారు. చదువుకునే వయసులో డ్రగ్స్, చెడు వ్యసనాలకు అలవాటు పడి కేసుల బారిన పడవద్దని విద్యార్థులకు సూచిస్తూ పలు చట్టాలపై విద్యార్థులకు ఆయన అవగాహన కల్పించారు. ఆకతాయిలు మహిళలను, విద్యార్థులను వేధిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. అంతకుముందు బెట్టింగ్ యాప్, లోన్ యాప్, మోటారు వెహికల్ చట్టం, ట్రాఫిక్ రూల్స్, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ లేకుండా ప్రయాణం, సమాచార హక్కు చట్టం పలు చట్టాల పైన పలువురు న్యాయవాదులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం సీనియర్ సివిల్ జడ్జ్ నాగేశ్వరరావును కళాశాల ఆధ్యాపక బృందం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెట్పుపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కంతి మోహన్ రెడ్డి, ఎస్ ఐ అనిల్ కుమార్, కళాశాల ప్రిన్సిపల్ ఆసం సంజీవ్ కుమార్, సీనియర్ న్యాయవాదులు మగ్గిడి వెంకట్ నర్సయ్య, కోటగిరి వెంకటస్వామి, శేఖర్, దయాకర్ వర్మ, శ్రీధర్ రెడ్డి, రాజేందర్, జేడి సుధాకర్, ఆనంద్ గౌడ్, అజయ్, రాజశేఖర్, సిహెచ్ శంకర్, కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సైకిళ్లను పంపిణి చేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:




కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుకునే విద్యార్థిని, విద్యార్థులందరికి మోదీ కానుకగా కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదినోత్సవం సందర్భంగా సైకిళ్ల పంపణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ఆ ప్రోగ్రాంలో భాగంగానే జమ్మికుంట మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివే విద్యార్థిని, విద్యార్థులకు సైకిళ్లను శనివారం అందించడం జరిగిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గంగాడి కృష్ణారెడ్డి ముందుగా విద్యార్థిని, విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేసి మాట్లాడుతూ… ప్రధానమంత్రి నరేంద్రమోదీ కానుక పేరుతో కేంద్ర మంత్రి బండి సంజయ్ స్వయంగా వివిధ సంస్థల నుండి సేకరించిన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి (సిఎస్ఆర్) నిధులతో ఈ సైకిళ్లను కొనుగోలు చేసి పేద విద్యార్థులకు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, మండల ప్రధాన కార్యదర్శి పుల్లూరు ఈశ్వర్, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు గిరవేణి ఐలయ్య యాదవ్, మండల కార్యదర్శి సమ్మయ్య, ఇల్లందు రాజమల్లు, బూత్ అధ్యక్షులు గుడ్ల రాజు, రవి, శ్రీను, రాకేష్, ప్రధానోపాధ్యాయులు సమ్మయ్య, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## భక్తులకు ఇబ్బంది కలగకుండా చర్యలు

-కమిషనర్ మోహన్

మెట్ పల్లిటౌన్ ప్రభాత వార్త



శ్రావణమాసం ప్రారంభమైనందున మెట్పల్లిలోని చెన్నకేశవ స్వామి దేవాలయం, త్రిశక్తి దేవాలయం, కృష్ణ మందిరం, కాశి బాగ్ హనుమాన్ దేవాలయం వద్ద పారిశుద్ధ్య పనులను మున్సిపల్ కమిషనర్ శ్రీ టి మోహన్ శనివారం పర్యవేక్షి ంచినారు. అనంతరం కమిషనర్ మాట్లా డుతూ శ్రావణమాసం ప్రారంభమైనందున్న దేవాలయ పరిసరాల్లో భక్తులకు ఇబ్బంది కలగకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరిగిందని దేవాలయ పరిసరాల్లో పిచ్చి మొక్కలు గడ్డి పెరిగిపోయినందున తొలగించి ట్రాక్టర్ల ద్వారా లిఫ్ట్ చేయించడం జరుగుతుందని తెలిపినారు ఈ కార్యక్రమం లో సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ ఎండి నిజాం అశోక్ నరేష్ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## నితిన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులు, టై, బెల్ట్,పుస్తకాల పంపిణి

మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :



నితిన్ చారిటబుల్ ట్రస్ట్ తిరుమల హాస్పిటల్ ఆధ్వర్యం లో మెట్పల్లి ని 4వ వార్డు ఏకలవ్యనగర్ లో శనివారం ప్రభుత్వ ప్రైమరీ ఈద్గా స్కూల్ లో డాక్టర్ ఆనంద్ బాబు విద్యార్థుల కు స్కూల్ బ్యాగ్స్,టై,బెల్ట్, బుక్స్,పెన్స్ మరియు పెన్సిల్స్ పంపిణీ చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పించడానికి ముందుంటామని డాక్టర్ ఆనంద్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అంగడి పురుషోత్తం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటిన బిజెపి నాయకులు

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మండలంలోని జగ్గసాగర్ కొండ స్వామి దేవాలయ ప్రాంగణంలో బిజెపి సీనియర్ నాయకులు ఇల్లెందుల కృష్ణ మాచారి శనివారం మొక్కలు నాటారు. శ్రావణమాసం మొదటి శనివారం సందర్భంగా కొండ స్వామి సన్నిధిలో గుట్టపై చెట్లు నాటడం జరిగిందని ఇల్లెందుల కృష్ణమాచారి తెలిపారు. ఈకార్యక్రమంలో పురోహితులు తిరు మలయ్య, ప్రకాష్,పాఠశాల విద్యా ర్థులు, తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త

# పురుగుల నివారణ పై రైతులకు అవగాహన

.తంగళ్ళపల్లి ప్రభాతవార్త..

తంగళ్ళపల్లి మండలం రాళ్లపేట గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం,బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో పత్తి పంటలో రసం పీల్చు పురుగుల నివారణకు పసుపు రంగు జిగురు అట్టల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు.ఈ మేరకు పత్తి పంటలో రసం పీల్చు పురుగుల నియంత్రణకు పసుపు రంగు జిగురు అట్టల వాడకం గురించి రైతులకు తెలియజేశారు.ఈ జిగురు అట్టలు పత్తి పంటను దెబ్బతీసే తెల్ల దోమలు,తామర పురుగులు,ఇతర రసం పీల్చు పురుగులని ఆకర్షించి పట్టుకునేలా రూపొందించబడ్డాయని రైతులకు వివరించారు. రసాయనిక మందులపై ఆధారపడకుండానే పురుగులను నియంత్రించడానికి ఇది ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ వాడకం వల్ల పురుగు మందుల పిచికారీ తగ్గించడం ద్వారా పర్యావరణాన్ని కూడా కాపాడుకోవచ్చు అని రైతులకు తెలిపారు.ఎకరానికి 10 చొప్పున అమరిస్తే తెల్ల దోమలు ఆకర్షించబడి జిగురుకు అంటుకుని చనిపోతాయి అని రైతులకు సూచించారు. అనంతరం విద్యార్థులు రైతుల పొలాల్లో పసుపు రంగు జిగురు అట్టలను ఎలా



అమర్చాలో ప్రదర్శన ద్వారా చూపించి,వాటిని సరైన ఎత్తులో,పంట మధ్యలో ఎలా ఏర్పాటు చేయాలో రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల సహాయ ఆచార్యులు సంపత్ కుమార్,వ్యవసాయ విస్తరణ అధికారి యశస్విని,ప్లాంట్ పాథాలజీ విభాగం అనూష,విద్యార్థులు ఛత్రపతి,శ్రావ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్య,వైద్య రంగాల్లో ప్రభుత్వం సమూల మార్పులు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



విద్య, వైద్య రంగాల్లో మౌలిక మార్పులకు రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.మండలంలోని రహీంఖాన్ పేట గ్రామంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఆన్ అకాడమీ ద్వారా ఆన్ లైన్ తరగతులను శనివారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం విద్య,వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ మౌలిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు వెచ్చిస్తోందని పేర్కొన్నారు.అందులో భాగంగానే పాఠశాలల్లో ముఖ్యంగా మోడల్ స్కూళ్లల్లో ఆన్ లైన్ తరగతులపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగానే ఆన్ లైన్ తరగతులు ప్రారంభిస్తున్నామన్నారు.ఈ నూతన విధానం ద్వారా విద్యార్థులకు పాఠ్యాంశాలు సులభంగా అర్థం చేసుకోవడమే కాకుండా సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం లభిస్తుందన్నారు.ఒక పాఠాన్ని మళ్లీ వినేందుకు వీలుకలుగుతుందని చెప్పారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకుంటూ భవిష్యత్తును నిర్దేశించుకోవాలన్నారు.సిరిసిల్ల జిల్లాలో పిల్లలకు ఆన్ లైన్ తరగతుల ద్వారా ప్రవేశ పరీక్షలకు ఉచితంగా శిక్షణ అందించేందుకు కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపిస్తున్నారంటూ ఎమ్మెల్యే కొనియాడారు.ఆదర్శ పాఠశాలల్లో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పూర్తి స్థాయిలో వినియోగించుకొని విజయవంతం కావాలని ఎమ్మెల్యే విద్యార్థులకు సూచించారు.సెలవు రోజుల్లో విద్యార్థులకు పూర్తిగా ఆటలకే పరిమితం కాకుండా చదువు కోసం కొంత సమయం వెచ్చించాలని కవ్వంపల్లి సూచించారు.గ్రాడ్యుయేషన్ పై చదువులకు వెళ్లాలంటే ప్రవేశ పరీక్ష రాయాల్సి ఉంటుందని అన్నారు.కష్టపడి చదివే విద్యార్థులు భవిష్యత్తులో బాగుపడతారని,మంచి జీవితాన్ని కొనసాగిస్తారని సూచించారు.ఆదర్శ పాఠశాలల్లో విద్యార్థులకు కలెక్టర్ తో కలిసి ఎమ్మెల్యే విద్యార్థులకు గణితం, తెలుగు,అకౌంటింగ్,ఆంగ్లం పాఠాలను బోధించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగి వారి నుండి సమాధానాలు రాబట్టారు. అలాగే విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఆన్ లైన్ తరగతుల ద్వారా పోటీ పరీక్షలకు సిద్ధంరాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ,పేదలు అధికంగా ఉండే ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే పిల్లలకు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేలా ఆన్ లైన్ తరగతుల ద్వారా ఉచితంగా శిక్షణ అందిస్తున్నామన్నారు.ఆన్ లైన్ తరగతుల్లో దేశంలోని నిపుణులైన ఉపాధ్యాయులచే పిల్లలకు బోధన జరుగుతుందని, ఢిల్లీ లో విద్యార్థులకు అందే శిక్షణ నేడు సాంకేతికతను వినియోగించుకుని సిరిసిల్ల జిల్లాలోని విద్యార్థులకు కూడా అందిస్తున్నామని చెప్పారు. ప్రతి రోజు కనీసం 2 గంటల పాటు ఆన్ లైన్ కోచింగ్ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థి జీవితంలో 10,11,12వ తరగతులు అత్యంత కీలకమని,దీనిని సద్వినియోగం చేసుకుంటే జీవితం బాగుంటుందని అన్నారు.కాలిక్యులస్, ఆర్గానిక్ ఫార్మింగ్,ఎలక్ట్రో మ్యాగ్నెటిసమ్ వంటి ముఖ్యమైన పాఠ్యాంశాలను కాన్సెప్ట్ పక్కాగా నేర్చుకోవాలని కలెక్టర్ చెప్పారు.ఆన్ లైన్ తరగతులలో సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం ఉందని,ప్రతి విద్యార్థి తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.విద్యార్థులకు ఏదైనా ఇబ్బందులు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకుని వస్తే సత్వరమే పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ప్రభుత్వం కల్పించిన ఆన్ లైన్ తరగతులు శిక్షణ సౌకర్యం విద్యార్థుల సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# విద్యార్థులకు టై, బెల్ట్ ల పంపిణీ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల పట్టణంలోని నెహ్రూ నగర్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పూర్వ విద్యార్థులు కొక్కుల తిరుపతి ,అన్నల్దాస్ సత్యనారాయణ ,ఊషకోయల మనోహర్ ,గడ్డం ఆంజనేయులు టై ,బెల్ట్ , ఐడి కార్డులను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగుల భాగ్యరేఖ మాట్లాడుతూ నలుగురు పూర్వ విద్యార్థులు క్రమశిక్షణతో ఎదిగి వివిధ రంగాలలో స్థిరపడి తాము చదువుకున్న పాఠశాలకు ఏదైనా సహాయం చేయాలనే సత్సంకల్పంతో గత నాలుగు సంవత్సరాలుగా నెహ్రూ నగర్ పాఠశాల విద్యార్థులకు టై బెల్ట్ మరియుఐడి కార్డులను అందజేయడం ఇతర పూర్వ విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారన్నారు . పాఠశాల విద్యార్థిని విద్యార్థులు అందరు నుంచి స్ఫూర్తిని పొంది కష్టపడి జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గుత్తికొండ రాజశేఖర్,గన్నమనేని శ్రీనివాసరావు ,కోడం భారతి ,ఎండి సలావుద్దీన్ , కీర్తి, ప్రకాష్ , శరత్ బాబు, గంగారాం , కరుణశ్రీ, పద్మ ,బొడ్డు శ్రీనివాస్ ,రాధాకిషన్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కార్గిల్ విజయ్ దివాస్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

పట్టణంలోని కార్గిల్ లేక్ లోని వైజయంతి యుద్ధ ట్యాంక్ వద్ద కార్గిల్ విజయ్ దివాస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడెపు రవీందర్ మాట్లాడుతూ భారత భూభాగాన్ని ఆక్రమించుకోవాలని కుట్ర పన్నిన పాకిస్తాన్ కు మన దేశ ఆర్మీ పరాక్రమాన్ని రుచి చూపించిందన్నారు . ఆపరేషన్ విజయ్ పేరిట కార్గిల్ నుంచి యుద్ధభేరి మోగించి శత్రు సేనలను తరిమికొట్టి నేటికి 26 ఏళ్లు పూర్తయ్యింది అన్నారు . కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న మిలటరీ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ కృష్ణ , ఎస్ ఎం సాగర్ సింగ్, సుబేదార్ మేజర్ , కార్గిల్ విజయ్ దివాస్ లో హాజరయ్యారు. వీరిని మాజీ మున్సిపల్ చైర్మన్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్, మాజీ పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్, గాజుల సదానందం, రాజిరెడ్డి, శీలం రాజు, మోర శ్రీనివాస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ షాప్ లను తనిఖీ చేసిన వ్యవసాయ అధికారి

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం మండల వ్యవసాయ అధికారి సంజీవ్ తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ మేరకు ఎరువుల దుకాణాలలో ఉన్న స్టాకును,రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ వర్షాలు పడుతున్న నేపథ్యంలో రైతులు రెండు,మూడు రోజులు ఎరువులను పంటలకు వేయవద్దని సూచించారు.



# భారీ వర్షాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన మూలంగా కురుస్తున్న భారీ వర్షాల పట్ల గంభీరావుపేట మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ మారుతి రెడ్డి కోరారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లరాదని సూచించారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండరాదని, విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలన్నారు. పాఠశాలకు వచ్చే విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కాలువలు, వాగులు దాటి వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు, గొర్ల కాపరులు కురుస్తున్న వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. పురాతన ఇండ్లలో నివసిస్తున్న వారు కురుస్తున్నభారీ వర్షాలకు ఇండ్లు కూలే ప్రమాదం ఉందని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కురుస్తున్న వర్షాల మూలంగా ఏమైనా సంఘటనలు జరిగిన పక్షంలో తక్షణం సంబంధిత రెవెన్యూ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

వీర్నపల్లి ప్రభాత వార్త:



రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు కురుస్తున్నందున మండల ప్రజలు రైతులు పొలాల వద్దకు వెళుతున్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పంటపొలాల వద్ద రైతులు కరెంట్ స్టార్టర్ల,మోటార్ల వద్దకు వెళ్లే విద్యుత్ కనెక్షన్ ల వైర్లు, కరెంట్ స్తంభాలతో జాగ్రత్తగా ఉండాలని శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ప్రజలు ఉండరాదని భారీ వర్షాలతో వచ్చే వరదలు, నిండిన కుంటలు చెరువుల వద్ద జాగ్రత్తగా ఉండాలని అత్యవసరం ఐతే తప్ప ప్రజలు బయటకు వెళ్ళ రాదని పాఠశాల సమయాల్లో విద్యార్థులు అంగన్వాడీ చిన్న పిల్లల విషయంలో ఉపాధ్యాయులు జాగ్రత్తలు పాటించాలని శిథిలావస్థలో ఉన్న తరగతుల్లో ఉంచరాదని అన్నారు అత్యవసర సమయంలో స్థానిక ఎమ్మార్వో,స్థానిక ఎస్సై సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పిట్ల నాగరాజు మండల ప్రజలకు తెలియజేశారు

# నూతన రేషన్ కార్డులు, సీఎం రిలీఫ్ ఫండ్, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ.

**-బడుగు బలహీనవర్గాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం**

**-జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

బీర్ పూర్ ప్రభాతవార్త

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం లో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పర్యటించారు. పర్యటనలో భాగంగా మండలం లోని చిత్రవేని గూడెంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను పునః ప్రారంభం చేసిగ్రామానికి చెందిన చిక్రం గంగారం కు దివ్యాంగుల సంక్షేమ శాఖ ద్వారా మంజూరైన 50వేల రూపాయల విలువగల చెక్కును అందజేశారు..ఇందిరానగర్ గ్రామం లో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 5లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం మండలనికి మంజూరైన 583 నూతన తెల్ల రేషన్ కార్డులను, మండలానికి చెందిన 10మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 2 లక్షల 50 వేల రూపాయల విలువగల చెక్కులను,10 మంది ఆడబిడ్డలకు షాది ముభారక్ పథకం ద్వారా మంజూరైన 10 లక్షల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు బీర్ పూర్ రైతువేదిక లో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ జిల్లా



మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు, డిఇఓ రామునాయక్,ఎమ్మార్వో సుజాత, ఎంపీడీవో బీమేష్,ఎంఈఓ నాగభూషణం, నాయకులునారపక రమేష్,నల్ల మహిపాల్ రెడ్డి,చిక్రం మారుతి, అడేపు రవి, శీలం రమేష్, జలపతి,నరేందర్, గంగన్న,ప్రభాకర్,సుషీన్, రమేష్ బాబు, మల్లేష్ అరవింద్,అధికారులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కేజీ టూ పీజీ పాఠశాల ఆవరణలో ఆచార్య జయశంకర్ విగ్రహ ఏర్పాటు

**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**-ఆచార్య జయశంకర్ విగ్రహ ఏర్పాటుపై నిర్వహించిన స్టాట్యూ కమిటీ**

**-సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ**

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టూ పీజీ పాఠశాల ఆవరణలో ఆచార్య జయశంకర్ విగ్రహ ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరం లో మండల కేంద్రంలో ఏర్పాటు చేయనున్న ఆచార్య జయశంకర్ విగ్రహ ఏర్పాటు పై నిర్వహించిన స్టాట్యూ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, జిల్లా ఎస్పీ మహేష్ బి గితే తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఆచార్య జయశంకర్ చిత్రపటం ఉందని, అవకాశం ఉన్నచోట విగ్రహం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మండలం కేంద్రంలోని నమాజ్ చెరువు వద్ద ఆచార్య కొత్తపల్లి జయ శంకర్ విగ్రహ ఏర్పాటు గురించి చర్చించి ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం



చెరువు ఎఫ్.టి.ఎల్ లో పరిధిలో ఉండి ఎటువంటి నిర్మాణాలు చేపట్టడానికి వీలు లేనందున జయశంకర్ విగ్రహం ఏర్పాటు కుదరదని కలెక్టర్ స్పష్టం చేశారు.స్టాట్యూ కమిటీ సభ్యులు అంగీకారం మేరకు గంభీరావు పేట మండలంలో ఉన్న కేజీ టూ పీజీ పాఠశాల ఆవరణలో ఆచార్య జయశంకర్ విగ్రహ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు, దీనికి సంబంధించి అవసరమైన తదుపరి చర్యలను రోడ్లు భవనాల శాఖ అధికారులు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశం లో ఆర్ అండ్ బి ఈ నరసింహ చారి, ఈ.ఈ.పి.ఆర్. సుదర్శన్ రెడ్డి, ఇరిగేషన్ ఈ ఈ కిషోర్ లతోపాటు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పారమితలో నమూనా ఎన్నికల కార్యక్రమం

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:



ఆల్గునూర్ పారమిత వరల్డ్ స్కూల్ లో విద్యార్థి నాయకులను ఎన్నుకోవడానికి ఎన్నికలను శనివారం నిర్వహించారు. దానిలో భాగంగా హెడ్ బాయ్, హెడ్ గర్ల్, క్రీడా రంగానికి, క్రమశిక్షణ రంగానికి , అసెంబ్లీ, సాంస్కృతిక రంగానికి లీడర్లను ఇబ్యాలెట్ ,పేపర్ బ్యాలెట్ విధానంలో ఓటుహక్కును వినియోగించుకొని ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులే బూత్ అధికారులుగా, ఎలక్షన్ అధికారులుగా, ప్రిసైడింగ్ అధికారిగా, ఎన్నికల అధికారిగా విద్యార్థులు విధులను నిర్వహించడం జరిగింది. విద్యార్థులందరూ ఆసక్తిగా వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఉపాధ్యాయులను, విద్యార్థులను పాఠశాల అధినేత డా. ఇ. ప్రసాద్ రావు ప్రత్యేకంగా అభినందించారు. ప్రజాస్వామ్యం లో ఓటుకు ఉన్న ప్రాధాన్యత ను,విలువను తెలుపుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని భవిష్యత్తులో విద్యార్థులే రాష్ట్ర, దేశ రాజకీయాలలో కీలక బాధ్యతలు నిర్వహిస్తారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, వి.యు.యం. ప్రసాద్, రమణ, వినోద్ రావు,ప్రిన్సిపాల్ ఎం.శ్రీకర్, సాంఘీక ఉపాధ్యాయుడు స్వామి,అలోక్ ఇంట్రా మ్యూరల్ కమిటీ మెంబర్ కె.శ్రీనివాస్ ,పి.ఈ.టి లు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి మున్సిపాలిటీలో అధ్వాన్నమైన రోడ్లు

**-రోడ్లపై జనం వెళ్లే పరిస్థితి లేదు**

**-కొత్తపల్లి, చర్లబూత్కూర్ కార్యకర్తల నివాసాలకు వెళ్లిన బండి సంజయ్**

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:

కొత్తపల్లి మున్సిపాలిటీ పరిధిలో రోడ్లు అధ్వాన్నంగా మారాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు స్థానిక బీజేపీ నేతలు మొరపెట్టుకున్నారు. కొత్తపల్లిలో బీజేపీ సీనియర్ కార్యకర్త మహేందర్ తల్లి చనిపోవడంతో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా స్థానిక బీజేపీ నాయకులతో కొద్దిసేపు ముచ్చటించారు. అనంతరం మాజీ మేయర్ సునీల్ రావుతో కలిసి తిరిగి వస్తుండగా బీజేపీ సీనియర్ నేత వాసాల రమేశ్, కరీంనగర్ మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, మాజీ కార్పొరేటర్ బండ రమణారెడ్డి ఎదురై కొత్తపల్లిలో రోడ్ల దుస్థితిని పరిశీలించాలని కోరారు. దీంతో వారితో కలిసి బండి సంజయ్ గుంతలు పడి వర్షంతో నిండిన రోడ్లను పరిశీలించారు. ఈ రోడ్లపై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రజలు తిరగలేని పరిస్థితి నెలకొందని వారు సంజయ్ కి వివరించారు.. తక్షణమే ఈ రోడ్లును బాగు చేయించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ తో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అంతకుముందు చర్ల బూత్కూర్ లో బీజేపీ సీనియర్ కార్యకర్త రమణారెడ్డి నివాసానికి వెళ్లారు. రమణారెడ్డి తల్లి ఇటీవల మరణించిన నేపథ్యంలో ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు.



## రాజకీయ లబ్ధి కోసమే

# బిజెపి, బిఆర్ఎస్ పార్టీల డ్రామాలు

**-రామగుండం ఎమ్మెల్యే**

గోదావరిఖని, ప్రభాతవార్త



రాజకీయ లబ్ధి కోసమే బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు డ్రామాలాడుతున్నాయని రామగుండం ఎమ్మెల్యే అన్నారు. న్యూఢల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, మాజీ ఉప ముఖ్యమంత్రి వాకిటి శ్రీహరి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో కలిసి ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసి రిజర్వేషన్ల అంశంపై ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు బిసిలపై నిజమైన ప్రేమ లేదని, వారు కేవలం రాజకీయ లబ్ధి కోసమే డ్రామాలు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని బిసిలకు న్యాయం జరగాలంటే కేంద్రం వద్ద పెండిరగ్‌లో ఉన్న బిసి రిజర్వేషన్ బిల్లుపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బిసి బిడ్డగా ఈ అన్యాయాన్ని ఊరుకునే ప్రసక్తే లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం బిసిలను మోసం చేస్తే దీని మీద తమ పోరాటం ముమ్మరంగా కొనసాగుతుందన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు బిసిల హక్కుల విషయంలో కపట వైఖరి ప్రదర్శిస్తే, ప్రజల మధ్యలో ఆ పార్టీలను ఎండగడుతామని, బిసి రిజర్వేషన్ బిల్లును రాష్ట్రపతి దగ్గర ఆమోదించాలన్న డిమాండ్‌పై తాము కట్టుబడి ఉన్నామని అన్నారు.

## మహిళా సంఘాల ద్వారా

# జామ్ తయారీ సెంటర్ ఏర్పాటు

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-ఎన్ఐఎఫ్‌టిఇఎం ప్రాజెక్టుపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త



మహిళా సంఘాల ద్వారా జామ్ తయారీ సెంటర్ ఏర్పాటుకు కార్యాచరణ తయారు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఎన్ఐఎఫ్‌టిఇఎం ప్రాజెక్టుపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, తాటి ముంజలతో జామ్ తయారీ సెంటర్ మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ తయారు చేయాలని అన్నారు. జిల్లాలో ఎన్ని ఈత, తాటి చెట్లు ఉన్నాయి, దిగుబడి ఎంత అవుతుంది, జామ్ తయారీ సెంటర్ ఏర్పాటు వల్ల గీత కార్మికులకు ఎటువంటి లాభం కల్గుతుందో స్పష్టంగా అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద 100 లీటర్ల తయారీ సెంటర్ లను 6 నెలల పాటు నడపాలని అన్నారు. ఈత చెట్లు అధికంగా ఉన్న ప్రాంతంలో సెంటర్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, ఎక్సైజ్ సూపరిండెంట్ మహిపాల్ రెడ్డి , ఎల్.డి.ఎం. వెంకటేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్‌లో ఎన్సిసి కెడెట్లకు సర్టిఫికెట్స్ పంపిణీ

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:



విద్యార్థులకు ప్రాథమిక దశ నుండి దేశభక్తి పెంపొందించాలని, దేశం పట్ల విధేయతను ప్రదర్శించాలని తద్వారా వారికి సమాజంలో ఉత్తమమైన గుర్తింపు లభిస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు.శనివారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ టెక్నో పాఠశాలలో వేడుకగా నిర్వహించినటువంటి ఎన్ సిసి ఏ సర్టిఫికెట్స్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు..విద్యార్థులు చదువుతోపాటు సామాజిక కార్యక్రమాలలో సైతం పాల్గొని అవగాహన పెంచుకోవాలని తెలిపారు. ముఖ్యంగా సమాజంలో పలు కార్యక్రమాలకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి దేశం పట్ల విధి నిర్వహణను చక్కగా నిర్వర్తించాలన్నారు. హక్కులను సకాలంలో వృధా కాకుండా చూసుకోవాలని సూచించారు.ఎన్సిసి ద్వారా దేశ సమగ్రతను పెంపొందించడమే కాకుండా దేశంలో చోటుచేసుకునేటువంటి పలు పరిణామాలను సైతం అరికట్ట వచ్చని తెలిపారు.ముఖ్యంగా విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించడం లక్ష్యంగా పాఠశాలలో ఎన్సిసి కార్యకలాపాలను చాలా దిగ్విజయంగా కొనసాగించడం జరుగుతుందన్నారు.ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలో పలు పరీక్ష నిర్వహించి వారిని ఇతర స్థాయిలకు పంపించడం జరుగుతుందన్నారు. ఇటీవల కాలంలో పాఠశాల ప్రాంగణంలో ఎన్సిసి అధికారులుచే నిర్వహింపబడినటువంటి ఏ సర్టిఫికెట్ పరీక్షలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన 46 మందివిద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రజని ఫెర్టిలిటీ సెంటర్‌లో ఐవిఎఫ్ ఎంబ్రియోలజీ వేడుకలు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:





ప్రపంచ ఐవిఎఫ్,ఎంబ్రియోలజీ డే వేడుకలు శుక్రవారం కరీంనగర్ ఇందిరానగర్ లోని రెనే హాస్పిటల్ ఆడిటోరియంలో రెనే వైద్య సంస్థల మేనేజింగ్ డైరెక్టర్, ఫర్టిలిటీ ఎక్స్ పర్ట్,రజిని ఫెర్టిలిటీ సెంటర్ అధినేత్రి డాక్టర్ బంగారి రజిని ప్రియదర్శిని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ వేడుకలలో ముఖ్య అతిథిగా శాతవాహన యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఉమేష్ కుమార్, అతిథిగా డైరెక్టర్ అకాడమిక్ ఆడిట్ సెల్ శాతవాహన యూనివర్సిటీ డాక్టర్ సరసిజా లు పాల్గొన్నారు.ప్రపంచ ఐవిఎఫ్, ఎంబ్రియోలజీ డే సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు డాక్టర్ బంగారి రజిని ప్రియదర్శిని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అసిస్టెంట్ రిప్రొడక్టివ్ ట్రీట్మెంట్ లోని ఐవిఎఫ్ విధానం ద్వారా ప్రపంచంలో మొట్టమొదటిసారి జూలై 25 1978లో ఇంగ్లాండ్లో లూయిస్ జాయ్ బ్రౌనీ అనే అమ్మాయి జన్మించడం జరిగిందని తెలిపారు.ప్రతి సంవత్సరం జూలై 25 రోజున వరల్డ్ ఐవిఎఫ్,ఎంబ్రియోలజీ డేను జరుపుకోవడం జరుగుతుందన్నారు.అసిస్టెంట్ రిప్రొడక్టివ్ ట్రీట్మెంట్ లోని వివిధ రకాల అత్యాధునిక వైద్య విధానాల ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది పిల్లలు లేని దంపతులకు పిల్లలు పుట్టడం జరుగుతుందని వివరించారు.వరల్డ్ ఐవిఎఫ్, ఎంబ్రియాలజీ డే పురస్కరించుకొని రజిని ఎడ్యుకేషనల్ సొసైటీ ద్వారా నూతనంగా రెండు ఎంబ్రియాలజీ క్రష్ కోర్సులు ఎంబ్రియోలజీ విభాగంలో ప్రవేశపెడుతున్నట్టు తెలిపారు. జీవశాస్త్రంలో పట్టాభద్రులైన యువత ఇట్టి సదవకాశాన్ని ఉపయోగించుకొని ఐవిఎఫ్ వైద్యరంగంలో వాళ్ళ ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకోవాలని తెలియజేశారు.ఇదే కాకుండా ఐవిఎఫ్ వైద్య విభాగంలో ఎంబ్రియాలజిస్ట్ల పాత్ర ఎంతో గొప్పదని కొనియాడారు.వైస్ చాన్సలర్ ఉమేష్ కుమార్ మాట్లాడుతూ ఐవిఎఫ్ వైద్యరంగంలో డాక్టర్ బంగారి రజిని ప్రియదర్శిని అందిస్తున్న వైద్య సేవలను కొనియాడారు. ప్రపంచవ్యాప్తంగా ఏ రంగంలో కృత్రిమ మేధా ద్వారా ఎంత ఆధునికత సంతరించుకున్న ప్రత్యక్ష గురువుకు మించిన, గురువు లేరని, ప్రతి దానికి గూగుల్ సర్చ్ పరిష్కారం కాదని మరీ ముఖ్యంగా వైద్యరంగంలో ఇలాంటి గూగుల్ సెర్చ్ సొంత వైద్య విధానం ద్వారా ఎన్నో దుష్పరిణామాలు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శాతవాహన లైన్స్ క్లబ్ నుండి అధ్యక్షుడు తిరుపతి రెడ్డి , సెక్రెటరీ చంద్రశేఖర్ గౌడ్ , ట్రెజరర్ సురేందర్, సభ్యుడు మహేందర్, కార్డియోతోరాసిక్ సర్జన్ డాక్టర్ రవికుమార్,కార్డియాలజిస్ట్ దినకర్, రజని ఫెర్టిలిటీ సెంటర్ చీఫ్ ఎంబ్రాలజిస్ట్ డా.రాజేందర్ యాదవ్,జనరల్ మేనేజర్ పవన్ ప్రసాద్,నాన్ క్లినికల్ డైరెక్టర్ మేకల అరవింద్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చెయ్యాలి

చిగురుమామిడి, ప్రభాత వార్త:

అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సీపీఐ జాతీయ నేత చాడ వెంకటరెడ్డితో కలిసి జిల్లా ఇంచార్జీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు శనివారం రోజున సిపిఐ నేతల వినతి పత్రం అందజేశారు. అరులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్,సహకార శాఖ, కరీంనగర్ జిల్లా ఇంచార్జీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు శనివారం రోజున హైదారాబాద్ లోని సచివాలయంలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి తో కలిసి సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు మాజీ జడ్పీటీసీ అందె స్వామి, సిపిఐ చిగురుమామిడి మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, సహాయ కార్యదర్శి బూడిద సదాశివలు కలిసి మంత్రికి వినతి పత్రం అందజేయడం జరిగింది.



# ట్రాఫిక్ సిబ్బందికి నూతన హెల్మెట్‌లు అందజేసిన కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:




కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి నూతన హెల్మెట్లను అంద జేస్తూ, శనివారం ప్రత్యేక కార్య క్రమాన్ని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం, పాల్గొని, ట్రాఫిక్ సిబ్బందికి స్వయంగా నూతన హెల్మెట్లను అందించారు.ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ "సిబ్బంది భద్రత కాపాడడమే కాదు, వారు విధుల్లో మరింత చురుకుగా, సమర్థవంతంగా పనిచేయగలిగేలా అవసరమైన సదుపాయాలు, ఎక్విప్మెంట్ కల్పించడం ప్రధాన బాధ్యత అన్నారు. హెల్మెట్ లాంటి రక్షణ కవచాలు ట్రాఫిక్ సిబ్బందికి వారి విధుల్లో భద్రతను కల్పిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ యాదగిరి స్వామి, ఇన్స్పెక్టర్ కరీముల్లాఖాన్ ఇతర ఉన్నతాధికారులు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## కరీంనగర్ వార్త

# పారమితలో కార్గిల్ విజయదినోత్సవ వేడుకలు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



కరీంనగర్ పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో కార్గిల్ విజయ దినోత్సవ్ ను పురస్కరించుకుని వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఆర్మీ కెప్టెన్ నరెడ్డి ఇంద్రాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు చక్కటి దేశభక్తిని ప్రతిబింబించే నృత్యాలు, గీతాలు ఆలపించి కార్గిల్ యుద్ధ అమర వీరులకు నివాళులు అర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, సమన్వయ కర్తలు,సిబ్బంది ముఖ్య అతిథినీ సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరూ సరియైన క్రమశిక్షణను అలవర్చుకుని మంచిగా చదువుకుని దేశప్రజలకు సేవ చేయాలన్నారు. సైనికులు దేశానికి చేసే సేవతో సమానం అని విద్యార్థులకు తెలియజేశారు.ప్రతీ ఒక్కరు తమ పనిని బాధ్యతతో నిర్వహించినట్లైతే అది దేశ సేవతో సమానమని చెప్పారు.పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద్ రావు కార్గిల్ యుద్ద వీరులకు నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, రష్మిత, అనూకర్ రావు, టి.యస్. వి.రమణ, వినోద్ రావు ,హన్మంతరావు, ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు నాగరాజు, రాము,విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

తిమ్మాపూర్ ప్రభాతవార్త :




మండలంలోని రేణిగుంట గ్రామానికి చెందిన బోయిని దివాకర్ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను రేణికుంట గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలుక రాజు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తన సానుభూతి తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు 16000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమం లో ఎలుక శ్రీధర్, బొంగాని రాజు గౌడ్ తమ్మీనవేణి రాములు యాదవ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు నరహరి గోపాల్ రెడ్డి, బాణాల కరుణాకర్, బోయిని లింగయ్య తదితరులు పాల్గొన్నారు

# ఏసిపి మాధవి కుటుంబాన్ని పరామర్శించిన దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ ఏసిపి మాధవి భర్త పోలీస్ ట్రైనింగ్ సెంటర్ డి.ఎస్.పి జిధుల మహేష్ బాబు ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా కరీంనగర్ లోని వారి నివాసానికి వెళ్లి ఏసిపి మాధవి కుటుంబాన్ని మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సలీం, ఎండి. లాల్, యువజన కాంగ్రెస్ నాయకులు ఉమ్మడి సందీప్, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలకు అట్టడుకుతున్న హుజురాబాద్..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:







రాష్ట్ర రాజధాని హైద్రాబాద్‌లో శుక్రవారం హుజురాబాద్ బిఆర్ఎస్ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, పలువురు మంత్రులపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శనివారం హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవకం, కమలాపూర్, ఇల్లందకుంట మండలాలలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి దిష్టిబోమ్మను దగ్ధం చేసారు. నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ ఆధేశాల మేరకు ఐదు మండలాల పోలీస్ స్టేషన్‌లలో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలంటూ ఫిర్యాదులు చేసారు. కమలాపూర్ మండల కేంద్రంలో గాడిదపై కౌశిక్‌రెడ్డి చిత్రపటాన్ని ఉంచి ఊరేగించారు. ఊరేగింపులో ఖబర్దార్ కౌశిక్‌రెడ్డి అంటూ కాంగ్రెస్ నేతలు హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీలో పుట్టి, కాంగ్రెస్ పార్టీలో పెరిగి, ఓనమాలు నేర్చుకుని, కన్నతల్లి పాలు తాగి రొమ్ము గుద్దినట్లు కాంగ్రెస్ నేతలపై అనుచితంగా మాట్లాడడం దుర్మార్గం అని కాంగ్రెస్ నేతలు హెచ్చరించారు.

## కౌశిక్‌పై.. నిప్పులు చెరిగిన మాజీ పిసిసి పత్తి కృష్ణారెడ్డి

ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై, మంత్రులపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ శనివారం జమ్మికుంటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై మాజీ పిసిసి సభ్యులు నిప్పులు చెరిగారు. కౌశిక్‌రెడ్డి తన స్థాయిని మరిచి, ముఖ్యమంత్రిలాంటి వ్యక్తులపై నిరాధారణమైన ఆరోపణలు చేస్తూ మాట్లాడటాన్ని కృష్ణారెడ్డి తీవ్రంగా ఖండించారు. వయస్సు తగ్గ మాటలు మాట్లాడాలని, మరోమారు ఇలాంటి మాటలు పునరావృతం అయితే.. నిన్ను హుజురాబాద్‌లో తిరగనివ్వమని కృష్ణారెడ్డి తీవ్రంగా హెచ్చరించారు. ఆధారాలు నిరూపించకపోతే జరగబోయే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని పిసిసి మాజీ సభ్యులు, కాంగ్రెస్ నేత కృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి అరుకాల వీరేశలింగం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, ఇల్లందకుంట దేవస్థానం అధ్యక్షులు ఇంగిలే రామరావు, ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొడం రజిత, జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట కవిత, సీనియర్ నాయకులు యండి సలీంలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే తీరుపై కత్తులు నూరిన కసుబోజుల..

హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులపై చేసిన నిరాదారణమైన అరోపణలను జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న విలేకరుల సమావేశంలో తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్సీ, టిపిసిసి బల్మూరి వెంకట్ జోలికి వస్తే నియోజకవర్గంలో తిరగనివ్వబోమని వెంకన్న ఎమ్మెల్యే తీరుపై కత్తులు నూరిన మాటలతో ఆగ్రహం వ్యక్తం చేసారు. తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని సమర్ధవంతమైన ప్రజాపాలనను చూసి ఓర్వలేక ఆధారాలు లేని నీచమైన ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైన నీ పద్దతులు మార్చుకోకపోతే నియోజకవర్గంలో తిరగనివ్వబోమని కసుబోజుల వెంకన్న తీవ్రంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు సలీంపాషా, సీనియర్ నాయకులు పోతుల శ్రీనివాస్, సింగిరెడ్డి రంజీత్‌రెడ్డి, గొట్టె ప్రభుదాస్, చిలువేరు రాజమొగిలి, గుర్రపు మొగిలి, ఆకినపల్లి మహేందర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.




# జాతీయ స్థాయి కబడ్డి పోటీలకు ఎంపిక

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



ఇటీవల ఆర్మూర్ లో జరిగిన రాష్ట్రస్థాయి సీనియర్ కబడ్డి పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి హుజురాబాద్ కు చెందిన కాశిరెడ్డి గౌతమ్, మేకల ప్రభాత్, విష్ణు వర్ధన్, వేల్పుల రమ్య అనే క్రీడాకారులు జాతీయ స్థాయి కబడ్డి పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 13వ తేదిన ఆర్మూర్ లో తెలంగాణ హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కబడ్డి క్రీడోత్సవాలు జరగగా అందులో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరచడంతో వీరిని జాతీయ స్థాయికి ఎంపిక చేశారు. ఈనెల 25, 26, 27, 28 తేదిలలో చండీఘర్ లో జరిగే జాతీయస్థాయి పోటీలలో ముగ్గరు క్రీడాకారులు పాల్గొన్నారు. కరీంనగర్ జిల్లా కబడ్డి అసోసియేషన్ ప్రెసిడెంట్ సొల్లు సారయ్య తెలిపారు. కాగా వీరి ఎంపిక పట్ల అసోసియేషన్ సెక్రెటరి బి. తిరుపతి గౌడ్, జాయింట్ సెక్రెటరి అంజయ్య, పలువురు క్రీడాకారులు అభినందించారు.

# చేపలు పెట్టకు వెళ్ళవద్దు

## జిల్లా మత్స్యశాఖ అధికారి సురేష్ బాబు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లాలో భారి వర్షములు కురుస్తున్నందున గోదావరి నది చెరువులు కుంటలు వాగులలో భారీగా వరదనీరు చేరుతున్నందున ఎవరు కూడా చేపల వేట చేయకూడదని వరద ఉధృతి వలన ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉన్నందున జిల్లా లోనీ సమస్త మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల అధ్యక్షులు కార్యదర్శులకు సభ్యులకు గోదావరి నది ఎల్లంపెల్లి బ్యాక్ వాటర్ లేసున్న దారులు ఎవరు కూడా చెరువులు కుంటలు మత్తడి దగ్గర ఇనుప జాలీలు సిమెంట్ దిమ్మెలు కర్రలు అడ్డుగా పెట్టకూడదు జిల్లా మత్స్యశాఖధికారి ప్రకటనలో తెలిపారు

# మెరుగైన విద్యుత్ సేవలు అందించడమే లక్ష్యం

## -జిల్లా ఇంజనీరింగ్ అధికారి గౌతమ్ రెడ్డి

*చెన్నారావుపేట, జూలై 26, ప్రభాతవార్త*

ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందిచడమే లక్ష్యమని వరంగల్ జిల్లా పర్యవేక్షక ఇంజనీరింగ్ అధికారి గౌతమ్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు మండలంలోని పాపయ్యపేట, విద్యుత్ సబ్‌స్టేషన్‌నందు రెండు ఫీడర్లకు కలిపి ఒక బ్రేకర్ ఉండటం వల్ల రైతులు ఇబ్బందులు పడ్డసాగారు. వారి సౌకర్యార్థం గ్రామంలో అదనపు బ్రేకర్‌ను ఏర్పాటు చేశారు. ఏర్పాటు అనంతరం జిల్లా అధికారి మాట్లాడుతూ గృహ, వ్యవసాయ అవసరాలకు నిరంతరం విద్యుత్ సరఫరా అందిస్తున్నామన్నారు

# గూడూరు హైస్కూల్ లో సైకిళ్ల పంపిణీ

కమలాపూర్, ప్రభాత వార్త:



కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం మోదీ కానుక పేరుతో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్ మాట్లాడుతూ పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదవడానికి ఈ సైకిళ్లు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. బండి సంజయ్ కుమార్ పేదల కోసం కృషి చేసే నాయకుడని, భవిష్యత్తులో మరిన్ని పదవులు చేపట్టి ప్రజలకు సేవ చేయాలని శ్రీనివాస్ కోరారు. ప్రతి సంవత్సరం 10వ తరగతి విద్యార్థులకు సైకిళ్లు అందజేస్తానని బండి సంజయ్ కుమార్ ఇచ్చిన మాట ప్రకారం ఈ కార్యక్రమం చేపట్టినట్లు శ్రీనివాస్ తెలిపారు. బండి సంజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా గూడూరు పాఠశాలలో విద్యార్థులకు సైకిళ్ళ పంపిణీ చేసినందుకు ప్రిన్సిపాల్ సంధ్యారాణి బండి సంజయ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిల్ కుమార్, ఎంఎన్ చారి, నాయుడు, బిక్షపతి, జయ, లలిత, విష్ణుప్రియ, స్వప్న, గూడూరు శక్తి కేంద్ర ఇంచార్జి పాక కుమార స్వామి, బిజెపి నాయకులు నద్దునూరి సదానందం, భాషబోయిన రాజ్ కుమార్, అంకతి రాజ్ కుమార్, బయగాని సుమంత్, అవినాష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలను సందర్శించిన డిఎంహెచ్ఓ

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణ శివారులోని బోర్నపల్లిలో ఉన్న మహాత్మ



జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాల ను శనివారం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ తన సిబ్బందితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వంట గదిని, బాత్ రూమ్ లను, హాస్టల్ పరిసరాలను గమనించారు. వంట చేసే సిబ్బందికి తగు సూచ నలు ఇచ్చారు. తరువాత ఎలుకలు కొరికిన విద్యార్థులను పరిశీలించారు. హాస్టల్ లో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని, బాలురకు తగిన వైద్య చికిత్స అందించాలని ఆదేశించారు. పిల్లలను ఎలుకలు, పాముల బారి నుండి కాపాడాలని, హాస్టల్లో తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ రాణి కి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎలబోతారం పల్లె దవాఖాన వైద్యాధికారిని డాక్టర్ మీనాక్షి, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ శ్యామ్, సూపర్ వైజర్ పాల్గొన్నారు.

### - వైద్య శిబిరం ఏర్పాటు

గురుకుల పాఠశాలలో బాలురను ఎలుకలు కొరికిన సంఘటన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు గురుకుల పాఠశాలలో వైద్య, ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు పలు పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కృష్ణారావు, డాక్టర్ మీనాక్షి, సూపర్ వైజర్ సోమ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మురుగు నీటి కాలువల్లో చెత్త వేయవద్దు

### నగర డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి
### మురుగు నీటి కాలువల్లో పూడిక తీత పనులను పరిశీలన

గోదావరిఖని, ప్రభాతవార్త





మురుగు నీటి కాలువల్లో చెత్త వేయవద్దని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి ప్రజలను కోరారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శనివారం వివిధ డివిజన్‌లలో చేపట్టిన మురుగు నీటి కాలువల్లో పూడిక తీత పనులను ఆయన పర్యవేక్షి ంచి స్థానికులకు అవగాహన కల్పించారు. పరిసరాలలో నివసిస్తున్న వారు కాలువలో చెత్త, ప్లాస్టిక్ కవర్లు వేయడం వలన మురుగు నీరు సాఫీగా ప్రవహించకుండా అడ్డుపడి వర్షాకాలంలో వరదలతోపాటు నిత్యం చుట్టు ప్రక్కల దుర్గంధం వ్యాపిస్తుందని అన్నారు. ప్రజలు సహకరించి కాలువలు, రోడ్లపై చెత్త వేయకుండా సహకరించాలని కోరారు. గాంధీ నగర్‌లోని గోశాలను సందర్శించి మున్సిపల్ వాహన సేవలు ఉపయోగించుకొని కంపోస్ట్ యార్డ్‌కు వ్యర్థాలు తరలించాలని నిర్వాహకులకు సూచించారు. కాగా వంద రోజుల ప్రణాళికలో భాగంగా విలీన గ్రామమైన లింగా పూర్‌లో ప్రత్యేక పారిశుద్ధ్య పనులతోపాటు రోడ్ల ప్రక్కన పెరిగిన తుమ్మ చెట్లు, పొదలు తొలగించి శుభ్రం చేశారు. ఫైవ్ ఇంక్ ౹లెన్ బస్ స్టాప్ ఆక్రమించిన వారిని ఖాళీ చేయించి ఆవరణ అంతా శుభ్రం చేయించి ప్రయాణికులకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దారు. ఐడిఎస్‌ఎంటి షాపింగ్ కాంప్లెక్స్ వెనుక పెద్ద కాలువ శుభ్రం చేశారు. ఈ కార్యక్రమాల్లో సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం, కిరణ్, మెప్మా సిఒలు ప్రియ దర్శిని, శమంతకమణి, వార్డు అధికారులు, ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్, ఆర్‌పిలు, స్వశక్తి మహిళలు, సానిటరీ జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దపల్లి వార్త



## ప్రత్తి పంటలో నీరు నిలవకుండా జాగ్రత్త వహించాలి

### మండల వ్యవసాయ అలధికారిణి ప్రత్యూష

జూలపల్లి, ప్రభాతవార్త:



ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వలన ప్రత్తి పంటలో నీరు నిలవకుండా జాగ్రత్త వహించాలి అని మండల వ్యవసాయ అధికారిణి ప్రత్యూష ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ప్రస్తుతం మన మండలంలో ప్రత్తి 3600 ఎకరాలు సాగు అయ్యిందని తెలుపుతూ నేలలో తేమ శాతం అధికంగా ఉండటం వల్ల మొక్కలు నేల నుండి పోషకాలు గ్రహించలేవు. కాబట్టి మొక్కలు ఎర్రబడటం గమనిస్తాము. దీని నివారణకు గాను వర్షం తగ్గిన వెంటనే నానో యూరియా ద్రావణం ను పిచికారి చేయాలి. నానో యూరియా ద్రావణం పరిమాణం 50 నానో మైక్రాన్ గా ఉండటం వలన ఇవి పత్ర రంధ్రాల గుండా మొక్కకు త్వరగా చేరుకోవడం జరుగుతుంది. కావున మొక్కలు త్వరగా కోలుకుంటాయి. వరి పంట విషయానికి వస్తే కొన్నిచోట్ల నాట్లు వేస్తున్నారు. నీటి ప్రవాహం ఉన్న ప్రాంతాల్లో, లోతట్టు ప్రాంతాలలో వర్షం తగ్గిన తర్వాత నాట్లు వేసుకోగలరని సూచించారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్న తరుణంలో ఎరువులు వేయరాదని ఒకవేళ ఎరువులు వేసినట్లయితే అవి నీటి ప్రవాహంలో కొట్టుకపోయి వృధా అవుతుందని తెలిపారు. మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, ప్రైవేటు ఎరువుల దుకాణాలలో కలుపుకొని 80.355 మెట్రిక్ టన్నుల యూరియా, 98.75 టి కాంప్లెక్స్ 31.5 టన్నుల పొటాష్ 15.3 టి సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ కలదు. కావున రైతులు యూరియా కోసం ఆందోళన చెందనవసరం లేదని అవసరం మేరకే ఎరువులను కొనుగోలు చేయాలని, ఒకవేళ రవాణా సౌకర్యం లేదని ముందే ఎరువులను కొనుగోలు చేసి నిల్వ చేసినట్లయితే ఎరువులలోని పోషక విలువలు తగ్గుతాయి. కావున రైతులు ఇట్టి నష్టాన్ని గుర్తించి అవసరం మేరకు కొనుగోలు చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ సురేష్, కో ఆర్డినేటర్ స్రవంతి, ఏఈఓ శ్రీ వాణి, రైతులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు సంఘ రాష్ట్ర కార్యదర్శిగా చంద్రమోళి

గోదావరిఖని, ప్రభాతవార్త



మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా గోదావరిఖనికి చెందిన ముచ్చకుర్తి చంద్రమోళి పటేల్ నియమితులయ్యారు. ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం పటేల్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేయగా, శుక్రవారం వేములవాడలో జరిగిన సంఘ సమావేశంలో నియామక ఉత్తర్వులు అందజేశారు. చంద్రమోళి ప్రస్తుతం రామగుండం నియోజక వర్గ అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. తన నియామకానికి కృషి చేసిన సంఘం గౌరవ అధ్యక్షులు, రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, అధ్యక్షులు పురుషోత్తం పటేల్, నియోజకవర్గ సంఘం గౌరవ అధ్యక్షురాలు మనాలి ఠాకూర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధికి తను శాయశక్తులా కృషి చేస్తానని ఈ సందర్భంగా చంద్రమోళి అన్నారు.

## విశ్వ భారతిలో న్యాయ విజ్ఞాన సదస్సు

గోదావరిఖని, ప్రభాతవార్త




ఎన్టీపీసీలోని విశ్వ భారతి హైస్కూల్‌లో 8, 9, 10వ తరగతుల విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సును శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చెర్మన్, గోదావరిఖని అదనపు జిల్లా జడ్జి డాక్టర్ టి.శ్రీనివాస రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చట్టాలపై, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. న్యాయ వ్యవస్థ, లా ఆండ్ ఆర్డర్ గురించి వివరించారు. అనంతరం విశ్వ భారతి నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్జి టి.శ్రీనివాస రావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు తౌటమ్ సతీష్, మొహమద్ ఉమర్, కుమార్, వరలక్ష్మి ్మ, గ్లోరీ, ఎన్టీపీసీ ఎస్ఐ లచ్చన్న, పాఠశాల ౹చెర్మన్ బందారపు యాదగిరి గౌడ్, హెడ్మాస్టర్ తిరుపతి గౌడ్, ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్ గౌడ్ తదితరులున్నారు.

## అకాల వర్షాల పట్ల రామగుండం ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### రామగుండం నియోజక వర్గ ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త

అకాల వర్షాల పట్ల రామగుండం ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని రామగుండం నియోజక వర్గ ఎమ్మెల్యే ఒక ప్రకటనలో సూచించారు. అత్యవసరం అయితే తప్ప బయటకి వెళ్ళకూడదని సూచించారు. ఎగువన మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాణహిత నది ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వరద ఉధృతిని ఎప్పటికపుడు పరిశీలించాలని జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, మున్సిపల్ ఇన్‌ఛార్జి కమిషనర్‌లతో ఫోన్లో మాట్లాడారు. రెవెన్యూ, పోలీస్, వివిధ శాఖల అధికారులకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

## అంతిమ యాత్రకు సేవా స్ఫూర్తి ఫౌండేషన్ సహాయం

గోదావరిఖని, ప్రభాతవార్త



రామగుండం కార్పొరేషన్ 23వ డివిజన్ సుభాష్ నగర్‌కు చెందిన నరసింహా ఫిట్స్ వచ్చి గోదావరిఖని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. అయితే అతనిది పేద కుటుంబం కావడంతో అంతిమయాత్రకు సహాయం కోరుతూ స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపల్లి మల్లేష్‌ను ఆశ్రయించగా, ఫౌండేషన్ సభ్యులు మడిపల్లి కుమార్ సహకారంతో నరసింహా అంతిమయాత్రకు కావాల్సిన సామాన్లను కుటుంబ సభ్యులు అందజేశారు. నరసింహా మరణం బాధాకరమన్నారు. ఈ సందర్భంగా మడిపల్లి కుమార్‌కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## కెటిఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కోరుకంటి

గోదావరిఖని, ప్రభాతవార్త



బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌కు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని తెలం గాణ భవన్‌లో కెటిఆర్‌ను మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కలిశారు. ఈ సందర్భంగా జన్మదిన శుభా కాంక్షలు తెలియజేశారు. కెటిఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు, అష్టైశ్వ ర్యాలతో వర్ధిల్లాలని, రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షి ంచారు.

## ఘనంగా అప్పని మొండయ్య సంస్మరణ సభ

ఓదెల ప్రభాతవార్త

ఓదెల మండల కేంద్రంలో నేత్రదాత అప్పని మొండయ్య సంస్మరణ సభను వారి స్వగృహంలో నిర్వహించిన కుటుంబ సభ్యులు, సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి మెరుగు భీష్మాచారి ఆధ్వర్యంలో సంస్మరణ సభను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో అతిథులుగా వచ్చిన సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ఈ కార్యక్రమానికి వచ్చిన బంధు మిత్రులకు నేత్ర అవయవ శరీర దానాలపై అవగాహన కల్పించినారు సదాశయ ఫౌండేషన్ జ్ఞాపికను మనుమడు రామినేని (అప్పని) రాకేష్ కూతురు లక్ష్మి ్మమల్లయ్య.లకు అందజేసి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న అప్పని స్వామి అప్పని తిరుపతి బోడ కుంటి మహేందర్ చెరుకు రాజు లు ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుటుంబానికి సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి ముఖ్య సలహాదారులు రమేష్ ప్రచార కార్యదర్శి వాసు, ఓదెల ప్రతినిధులు క్యాతం మల్లేశం, మెరుగు సారంగం, క్యాతం



# కేంద్రం 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేయాలి

- 9 షెడ్యూల్లో చేర్చి వెంటనే అమలు చేయాలి
-స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే పూర్తి చేయాలి
-గ్రామపంచాయతీలో కార్మికులకు వేతనాలు లేవు
-గ్రామాలలో కుంటుపడుతున్న అభివృద్ధి పనులు
-మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;**

కేంద్రం 42 శాతం బిసి రిజర్వేషన్ ను ,9 షెడ్యూల్లో చేర్చి వెంటనే అమలు చేయాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారుజిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో శనివారం మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఎన్నికల సమస్యహ నిర్వహించారు సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్లు పొందడం బీసీల హక్కు. అని అన్నారు.శాసనసభ,శాసన మండలి లో బి సి రిజర్వేషన్ల పై బి ఆర్ ఎస్, బీజేపీ పార్టీలు సుముఖత వ్యక్తం చేసాయి గవర్నర్ బి సి రిజర్వేషన్లపై ల పై కేంద్ర హోమ్ శాఖ కు నివేదించాల్సిన అవసరం లేదు గవర్నర్ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలకు రాజముద్ర వేయిలి కేంద్రం 9 వ షెడ్యులు లో బి సి ల కు కల్పించాల్సిన 42 శాతం రిజర్వేషన్ల ను చేర్చడానికి నాన్చివేత దోరాణి అవలంబిబిస్తుంది బిజెపి నాన్చివేత ధోరణితో బి సి ల కు అన్యాయం జరుగుతుందన్నారు గవర్నర్ కేంద్రానికి ఏజెంట్ కాదు.. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలను అమలు చేయడం అయిన రాజేశం బాధ్య అసెంబ్లీ, శాసనమండలిలో అనుకూలంగా వ్యవహరించిన బిజెపి నాయకులు కేంద్రంలో తమ బాధ్యత ను నిర్వర్తించడం లేదు విజ్ఞులైన కిషన్ రెడ్డి, బిజెపి రాష్ట్రఅధ్యక్షుడు రామచంద్రరావు బీసీలకు దక్కాల్సిన 42 శాతం రిజర్వేషన్ పై అడ్డుపడుతున్నారు గర్ల్ ఫ్రెండ్ సగం బి సురేష్ అమలు చేసి వెంటనే స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించడంతో గ్రామాలలో అభివృద్ధి సజావుగా సాగుతుంది పేర్కొన్నారు అనే గ్రామాలలో పార్సిద కార్మికులకు వేతనాలు అందడం లేదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బండ శంకర్ నందయ్య చలిగల్ రాజేందర్, రమేష్ బాబు మహిపాల్ గాజుల రాజేందర్, రాధా కిషన్, ఎం ఎ భారీ , మధు, మహిపాల్ రెడ్డి థాయ్ హెచ్ హెచ్చాల్గొన్నారు

# కౌశిక్ రెడ్డికి మతిభ్రమిస్తే వైద్యులను సంప్రదించాలి

**కరీంనగర్ టౌన్,ప్రభాత వార్త:**

హుజురాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినీ ఉద్దేశించి చేసిన నిరాధార ఆరోపణలను ఖండిస్తూ వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తో పాటు పలువురు కాంగ్రెస్ నేతలతో కలిసి నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ప్రెస్ మీట్ నిర్వహించారు.ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ హుజురాబాద్ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నేత పాడి కౌశిక్ రెడ్డి,ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మీద చేసిన నిరాధార ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ఫోన్ టాపింగ్ పాల్పడింది, తెలంగాణకు పరిచయం చేసిందే బిఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు.ఫోన్ టాపింగ్ ద్వారా రాజకీయ మంత్రులను,రాజకీయ నాయకులను, సినీ నటుల ఫోన్లను, కాంట్రాక్టర్ల ఫోన్లను హైకోర్టు న్యాయమూర్తుల ఫోన్లను ఎవరిని వదలకుండా ట్యాప్ చేశారనీ తెలిపారు.టెర్రరిస్టుల నెపంతో ఫోన్ టాపింగ్ కు పాల్పడినారు, ప్రభుత్వానికి, కోర్టులకు దొరకకుండా జాగ్రత్తపడి ఆధారాలను, రికార్డులను ధ్వంసం చేశారు,ఏదో విధంగా వార్తల్లో నిలవాలని దురుద్దేశంతో కౌశిక్ రెడ్డి ప్రభుత్వం పై ఆరోపణలు చేస్తున్నారని అన్నారు.ప్రతి మనిషికి కొన్ని హద్దులు ఉంటాయి, సొంత భార్య ఫోన్లను ట్యాపింగ్ చేసిన నీచ చరిత్ర బిఆర్ఎస్ నాయకులదనీ అన్నారు.కౌశిక్ రెడ్డికి మతి భ్రమిస్తే మెంటల్ ఆసుపత్రి వెళ్లి వైద్యులను సంప్రదించాలి, పిచ్చి ముదిరితే ప్రజలే తరిమి కొడతారన్నారు.చట్ట రీత్యా చర్యలు తీసుకొని జైలుకు పంపడం ఖాయమని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ఆయన జీవితంలో ఎంతో కష్టపడి సామాన్య కార్యకర్త స్థాయి నుండి ముఖ్యమంత్రి స్థాయి వరకు ఎదిగిన గొప్ప నేత అని వివరించారు.కేటీఆర్ ఫామ్ హౌస్ పై డ్రోన్ ఎగురవేశారని రేవంత్ రెడ్డినీ 14 రోజుల రిమాండ్ పంపినారని అన్నారు.రేవంత్ రెడ్డిపై ఆరోపణలు చేసే ముందు ఆధారాలు ఉంటే చూపించాలన్నారు.జడ్పిటిసి నుండి ముఖ్యమంత్రి స్థాయి వరకు 26 సంవత్సరాల ప్రస్థానంలో ఆయన తన గొప్ప వ్యక్తిత్వంతో ఎదిగారేతప్ప నీలా లుచ్చా రాజకీయాలు చేయలేదన్నారు.కెసిఆర్, కేటీఆర్ దగ్గర మార్కులు పొందడానికి కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై, నాయకులపై ఆరోపణలు చేస్తున్నాడని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని కౌశిక్ రెడ్డి పిచ్చి కలలు కంటూన్నాడనీ ఎమ్మెల్యే కవ్వం పల్లి అన్నారు.చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూపాడి కౌశిక్ రెడ్డి ఒక ఎమ్మెల్యేగా కాకుండా ఒక వీధి రౌడీలాగా క మాట్లాడుతున్నాడనీ విమర్శించారు.కౌశిక్ రెడ్డి వ్యవహారంపై తక్షణమే శాసనసభ స్పీకర్ జోక్యం చేసుకొని ఆయన శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలన్నారు. నిరాధార, నిబద్ధతలేని ఆరోపణలు చేయడం కౌశిక్ రెడ్డి మానుకోవాలన్నారు.సాక్షాత్తు ముఖ్యమంత్రి పట్ల ఈ విధంగా మాట్లాడితే నేటి యువతకు ఎలాంటి మెసేజ్ ఇస్తున్నాడో ఒకసారి ఆలోచించాలన్నారు.

## పొతారం లో పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా

**మల్యాల, ప్రభాత వార్త:**

మ్మల్యాల మండలం పోతారంలో శనివారం పల్లె పల్లె కు కాంగ్రెస్ జెండా పండగలో బాగంగా కాంగ్రెస్ జెండా ఆవిష్కరించారు,ఈ సందర్బంగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అందరూ సమన్వయంతో ప్రజలకు ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించి సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకువెళ్ళి రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు కృషి చేయాలని కోరారు, కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దొంగ ఆనంద రెడ్డి, మార్కెట్ కమిటీ అధ్యక్షులు బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్,సీనియర్ నాయకులు వెల్మ లక్ష్మారెడ్డి,దారం ఆదిరెడ్డి ,కోరే గంగయ్య,కంటే అరుణ్ , అడ్వకేట్ ప్రతిప్ , గంగాధర్,బండి రవి గౌడ్, శేఖర్ గౌడ్, రాజారాం రాజిరెడ్డి, విరమల్లు గౌడ్ ,శ్రీనివాస్ గౌడ్ కిషన్ రెడ్డి,శ్రీను పాల్గొన్నారు.



## రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-గంగాధర ఎస్ ఐ.వంశీ క్రిష్ణ**

**గంగాధర,ప్రభాత వార్త :**



రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని మరియు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ హెచ్చరికలను గమనిస్తూ అవసరమైతే తప్ప రోడ్డు ప్రయాణాలు చేయవద్దు అని ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలు, వరద ముంపునకు గురయ్యే రోడ్లు, వంతెనలు మీదుగా ప్రయాణించవద్దు అని తెగిపడిన విద్యుత్ తీగలు, కరెంటు స్తంభాలు , ట్రాన్స్ఫార్మర్లకు దూరంగా ఉండాలని .ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే విద్యుత్ సిబ్బందికి లేదా పోలీసులకి సమాచారం తెలియజేయలని.ఎత్తయిన ప్రదేశాల్లో ఫోన్లో మాట్లాడడం, చెట్ల కింద ఉండడం లాంటివి చేయకూడదని. బావులు,కుంటలు,కాలువలు వద్దకు వెళ్లవద్దని. రైతులు వ్యవసాయ పనుల కోసం బావులు, పొలాల్లోకి వెళ్ళినప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి, ముంపు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని గంగాధర ఎస్సై వంశీకృష్ణ తెలిపారు.

# చొప్పదండి వార్త



## పౌష్టిక ఆహారంతో అనారోగ్య సమస్యలు ఉత్పన్నం కావు

**-ఐసిడిఎస్ సూపర్వైజర్ కిరణ్మయి**

**చొప్పదండి ప్రభాతవార్త**



గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారాన్ని తీసుకుంటే అనారోగ్య సమస్యలు ఉత్పన్నం కావు అనిఐసిడిఎస్ సూపర్వైజర్ కిరణ్మయి అన్నారు ఈ మేరకు మండల పరిధిలోని కాట్నపల్లిఅనుబంధ గ్రామం మల్లన్న పల్లెలోని న్యాతకాని పల్లెలోని అంగన్వాడి సెంటర్లో గర్భిణీ స్త్రీలకు సీమంతాల కార్యక్రమాన్ని నిర్వహించగా వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గర్భిణీలు వైద్యులు సూచించిన పలు సూచనలు తప్పకుండా పాటించాలని కోరారు అంగన్వాడి సెంటర్లలో గర్భిణీలకు అందించే పౌష్టికాహారాన్ని తప్పకుండా తీసుకోవాలని కోరారు ఆకుకూరలను పండ్లను ఎక్కువగా తీసుకోవాలని అన్నారు అంగన్వాడి కేంద్రాలలో అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలని కోరారు అంగన్వాడి ఉపాధ్యాయురాలు ఏ రాజకుమారి ఏఎన్ఎం కే శ్రీలత ఆశ వర్కర్ బి లక్ష్మి గ్ర గర్భిణీ స్త్రీలు మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పెన్నులు నోట్ బుక్స్ అందజేలత

**గంగాధర,ప్రభాత వార్త:**



మండలం కేంద్రం లోని గట్టుభూత్కూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల కోరిక మేరకు ఆ పాఠశాలలో చదువుచున్న విద్యార్థులకు శనివారం రోజున లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ స్మార్ట్ సిటీ ఆధ్వర్యంలో నోటు బుక్స్, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు పాత కిరణ్ కుమార్, వుమ్మెంతుల శ్రీనివాస్ రెడ్డి, మావురం ప్రవీణ్ రెడ్డి గ్రామ తాజా మాజీ సర్పంచ్ కంకణాల విజేందర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్య ప్రకాష్, కంకణాల మల్లారెడ్డి, బొడ్డు మల్లేశం, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ధ్యాననిష్ట ఆశ్రమంలో సేవలు

**చొప్పదండి ప్రభాతవార్త,**

చొప్పదండి పట్టణానికి చెందిన జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు హనుమాన్ భజన మండలి సభ్యులు బెజ్జంకి మండల పరిధిలోని గాగిల్లాపూర్ లో ని ధ్యాననిష్ట ఆశ్రమంలో శ్రీ శ్రీ శ్రీ దయానందగిరి స్వాములవారి ఆరాధన మహోత్సవానికి తరలివెళ్లి వారి సేవలను అందించారు ఈ సందర్భంగా భక్తి పాటలను ఆలపించి భగవంతుని ప్రసన్నులను చేశారు ఈ సందర్భంగా హనుమాన్ భజన మండలి సభ్యులు చీకట్ల లచ్చయ్య జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులుగుర్రం మల్లారెడ్డి జయప్రద తమ సేవ సభ్యులతో పాల్గొని సేవలను అందించారు ఈ సందర్భంగా వారు అందించిన సేవలను ఆశ్రమ నిర్వాహకులు కొనియాడి వారిని ప్రత్యేకంగా సన్మానించారు




## కార్గిల్ దివాస్ సందర్భంగా కొవ్వొత్తులతో నివాళి

చందుర్తి జూలై 26 ప్రభాతవార్త



చందుర్తి మండలం సనుగుల గ్రామంలో కార్గిల్ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు దేశం కోసం కార్గిల్ లో ప్రాణాలర్పించిన భారత సైనికులకు క్రొవ్వత్తులతో, పూలతో విద్యార్థులు ఉపాధ్యాయులు నివాళులర్పించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ముఖేష్ మాట్లాడుతూ1999 ఫిబ్రవరిలో భారత్ పాకిస్తాన్ దేశాలమధ్య ఒప్పందం కుదిరింది కానీ కాశ్మీర్ ను ఆక్రమించుకోవాలన్న కుట్రతో పాకిస్తాన్ సైన్యం ఆపరేషన్ బదర్ అనే పేరిట ఉగ్రవాదులను భారత సరిహద్దుల్లోకి పంపించింది. అప్పటి భారత ప్రభుత్వం యుద్ధం చేయకుండ ఉండేందుకు ప్రయత్నించినా పాకిస్తాన్ తన పద్ధతి మార్చుకోకపోవడంతో మనం యుద్ధానికి వెళ్ళక తప్పలేదు 03మే1999న కార్గిల్ జిల్లాలో భారత దేశ నియంత్రణ రేఖ వెంబడి భారత్, పాకిస్థాన్ మధ్య కార్గిల్ యుద్ధం ప్రారంభమయిందని, దీనిని భారత సైన్యం ఆపరేషన్ విజయ్ అనే కోడ్ నేమ్ ను పెట్టుకుంది. అంతటి చలిలో,మంచు పర్వతాల్లో దాదాపు 60 రోజులపాటూ జరిగిన యుద్ధంలో ఇరుదేశాల సైనికులు చాలామంది చనిపోయారు. 527 మంది భారత సైనికులు అమరులయ్యారు. చివరికి జూలై 26న భారత భూభాగంలోకి ప్రవేశించిన పాకిస్తాన్ సైన్యాన్ని తిప్పికొట్టి భారతదేశ భూభాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవడం ద్వారా భారత్ విజయం సాధించామన్నారు, అందువల్ల ప్రతిఏటా జూలై 26 కార్గిల్ విజయ దినోత్సవం జరుపబడుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కోరెపు శ్రీనివాస్, నాతరి నాగమణి, చింతల హరిష్మా, మాదవి నవ్య విద్యార్థులు పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్‌ను అందుబాటులో ఉంచాలి

ప్రభాతవార్త కోనరావుపేట



మారుమూల గ్రామమైన కోనరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కేటాయించినఅంబులెన్స్ అందుబాటులో ఉండటం లేదని బిజెపి మండల అధ్యక్షుడు మిరియాల బాలాజీ అన్నారు.కోనరావుపేటలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కోనరావుపేటలో 108 అంబులెన్స్ అందుబాటులో ఉండటం లేదని ఆరోపించారు దీనివల్ల రాత్రిపూట ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు సిరిసిల్ల జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే సుమారు 30 కిలోమీటర్లు దూరం ఉంటుందని అన్నారు అంబులెన్స్ కు ఫోన్ చేస్తే గంట సమయం తీసుకున్న రావడంలేదని అన్నారు. అందుకే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కేటాయించిన అంబులెన్స్ మండల కేంద్రంలోని ఉండాలని కోరారు ఈ సందర్భంగా బీజేపీ నాయకులు సురేష్ గౌడ్ గంగాధర్ జింక వెంకటి మొత్కుమోహన్ వెంకటేశం పరశురాం, తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు కూలిన బాధితురాలికి ఆర్థిక సహాయం

ప్రభాతవార్త కోనరావుపేట

కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామానికి చెందిన వడ్లాల రామలక్ష్మి కి పెంకుటిల్లు ఇటీవల కురిసిన వర్షాలకు కూలడంతో ప్రభుత్వం నుండి వచ్చే తక్షణ సహాయం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి నందు గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షులు ఎక్కాలదేవి. శ్రీనివాస్ 4500 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా పాష మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తుందని ప్రభుత్వ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వర్షాలకు ఇల్లు కూలి నిస్సాయస్థితిలో ఉన్న పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా న్యాయం చేస్తానని మాట ఇచ్చారని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



## ఎరువులు రైతులకు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు

### -డీఎస్ఓ రామకృష్ణ

ప్రభాతవార్త కొనరావుపేట



ఎరువులు రైతులకు సకాలంలో అందజేయాలని అధిక ధరలకు అమ్మినచో కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్ఓ రామకృష్ణ అన్నారు శనివారం మండలంలోని కొలనూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ను ఆయన అకస్మాత్తుగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూరైతులకు అవసరమైన ఎరువుల సరఫరా ప్రభుత్వం పూర్తిగా చేపడుతోందని, ఎవరైనా కృత్రిమ కొరత సృష్టించినా లేదా ఎం.ఆర్.పి కంటే అధిక ధరలకు విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని రైతులు అవసరమైన కాంప్లెక్స్ ఎరువులు తమకు సమీపంలోని సహకార సంఘాల్లో లేదా ప్రైవేట్ ఎరువుల దుకాణాల్లో పొందవచ్చని తెలిపారు. ప్రస్తుతం అవసరమైన పరిమాణం మేరకే ఎరువులు కొనుగోలు చేయాలని, నిల్వ చేసుకోవద్దని సూచించారు.వ్యాపారులు ఎంఆర్పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తే, రైతులు వెంటనే వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అలాగే, నానో యూరియా, నానో డీఏపీ ఎరువులు అన్ని పంటలపై ఉపయోగించవచ్చని, ఇవి పంట దిగుబడులు పెంచడమే కాకుండా, నేల, నీరు, వాతావరణ కాలుష్యాన్నితగ్గిస్తాయని అన్నారు ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రెయిన్ డే సంబరాలు

చందుర్తి జూలై 26 ప్రభాతవార్త



చందుర్తి మండలం మరిగడ్డ ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల వర్షంలో వినూత్నంగా ఉత్సాహంగా రెయిన్ డే కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా విద్యార్థులు రంగురంగుల కాగితపు పడవలు తయారు చేసి నీటిలో వదులుతూ, గొడుగులు తిప్పుతూ ఆనందోత్సాహంగా గడిపారు . ఈ సందర్భంగా ఉపాధ్యాయులు వర్షపు నీటిని ఏవిధంగా నిల్వ చేసుకోవాలి, వాగులు, నదులు, చెరువులను ఏ విధంగా సంరక్షించుకోవాలి, వర్షం కురవడానికి కారణమైన అడవులను ఏ విధంగా సంరక్షించుకోవాలి అనే విషయాల గురించి విద్యార్థులకు వివరించారు, నీటి యొక్క ప్రాముఖ్యతను తెలుపుతూ నీరును వృధా చేయకూడదని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భార్గవి,రామస్వామి విద్యార్థులు పాల్గొన్నారు.

## వర్షాల దృష్ట్యా ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలి

రుద్రంగి ప్రభాతవార్త:



రుద్రంగి మండల ప్రజలకుభారీ వర్షాలు కురుస్తున్న దృష్ట్యాసమయంలో ప్రజలంతా జాగ్రత్తగాఉండాలని రుద్రంగి ఎస్ఐ బి శ్రీనివాస్‌కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుద్రంగిమండలాల ప్రజలకు రానున్న రెండుమూడు రోజుల్లో భారీ వర్షాలునాయని అవసరమైతే తప్పయటకి రాకూడదన్నారు లోతట్టుప్రాంత ప్రజలు అప్రమత్తంగాఉండాలని, విద్యుత్ స్తంభాలకు, పరికరాలకు దూరంగా ఉండాలన్నారు.వాహనదారులు రోడ్డు మీద అత్యంత వేగంగా ప్రయాణించరాదని, రోడ్డుమీద నిలువ ఉన్న నీటి యొక్క లోతును గమనించి ప్రయాణించాలన్నారు.అజాగ్రత్తగా కల్వర్టులు దాటే ప్రయత్నం చేయరాదని, చేపలు పట్టువారు,పశువులను మేపడానికి బయటకి వెళ్లేవారు ముఖ్యంగా గొర్ల కాపర్లుఅప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షం సమయంలో చెట్ల కింద ఉండడం పిడుగుపాటుకు గురయ్యే అవకాశం ఉందని, రైతులు వ్యవసాయ బావుదగ్గరికి వెళ్ళినప్పుడు కరెంటు మోటర్లతో జాగ్రత్తగా ఉండాలన్నారు.శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉండకూడదని, అత్యవసర సమయంలో సహాయం కొరకు డయల్ 100 ద్వారా పోలీసులను సంప్రదించాలనితెలిపారు..

## వానాకాలం విద్యుత్తో జాగ్రత్త

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల ప్రజలకు వానాకాలం విద్యుత్తో జాగ్రత్తగా ఉండాలని రుద్రంగి సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం అన్నారు.ముఖ్యంగా రైతులు అప్రమత్తంగా ఉండాలి.సొంతంగా మరమ్మతులు చేయొద్దుసిబ్బందికి సమాచారం ఇవ్వాలి.వానాకాలంవిద్యుత్ ప్రమాదాలు ఎక్కువగా చోటుచేసుకుంటాయి. వినియోగ దారులు జాగ్రత్తలు పాటించాలి. అనుభవం లేకుండా సొంతంగా మరమ్మతు చేస్తే ప్రమాదాల బారిన పడేఅవకాశం ఉంది. భారీ వర్షాల నేపథ్యంలో జాగ్రత్తగాఉండాలని విద్యుత్ అధికారులు సూచిస్తున్నారు.వర్షాకాలంలో ఈదురు గాలులతో చెట్లు విరిగి ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద సమస్యలు తలెత్తుతాయి. దీంతో రైతులుచిన్నచిన్న మరమ్మతులు చేస్తుంటారు.అలాంటి సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ట్రాన్స్ఫార్మర్లపై స్విచ్ పూర్తిగా నిలిచిపోక విద్యుదాఘాతానికి గురైఅవకాశాలు ఎక్కువ. ట్రాన్స్ఫార్మర్లకు మరమ్మతుచేయాల్సి వస్తే విద్యుత్ సిబ్బందికి సమాచారం ఇవ్వాలి.పాటించాల్సిన ముఖ్యాంశాలుఎర్తింగ్ తప్పకుండా చేసుకోవాలి. వర్షం కురిస్తే స్విచ్‌బోర్డు తడవకుండా జాగ్రత్తపడాలి. ట్రాన్స్ఫార్మర్, స్టార్టర్‌బాక్స్ చుట్టూ పిచ్చి మొక్కలు, పొదలు పెరగకుండా చూడాలి. ఎలాంటి పరిస్థితుల్లోనూ తెగిన విద్యుత్ తీగలనుతాకవద్దు. విద్యుత్ సిబ్బంది వచ్చే వరకు వాటిని తాకకూడదు.ప్రమాద సూచికలను ఏర్పాటు చేయాలి. మూగజీవాలనువిద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల దగ్గరకు వెళ్లకుండా ఉండేలాచూసుకోవాలి.విద్యుత్ సమస్యపై సమాచారం ఇవ్వాలి. తడి చేతులతోవిద్యుత్ పరికరాలు, తీగలు, స్విచ్లను, సపోర్ట్ వైర్లను,ఇనుప స్తంభాలను తాకకూడదు.వినియోగదారుల సమస్యల పరిష్కారానికి సిబ్బంది ఎప్పుడూ అందుబాటులోఉంటారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### -ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలి

### -జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

పెగడపల్లి, ప్రభాతవార్త,

మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓ.పి సేవలు, ఐపీ సేవలు, రికార్డ్స్ ల్యాబ్ రికార్డ్స్, ఐపీ రికార్డ్స్, మెడికల్ ఫార్మసి ఫీవర్ రిజిస్టర్ పరిశీలించి డాక్టర్లు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వర్షాకాలం సీజనల్ వ్యాధులు పై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రబలకుండా అవసరమైన మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు. ఆరోగ్య కేంద్రం ఆవరణంలో పేషంట్ల గదులలో శుభ్రంగా ఉండేలా చూడాలి. పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఆసుపత్రిలో వైద్య సేవలను గురించి నేరుగా పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని చుట్టుపక్కల ఖాళీ ప్లేస్ ఆవరణంలో పిచ్చి మొక్కలు ముండ్ల చెట్లు తొలగించి వెంటనే శానిటేషన్ చేపించాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ప్రమోద్ కుమార్, తాసిల్దార్ రవీందర్, వైద్యాధికారి నరేష్ తదితరులు ఉన్నారు.

## తూతూ మంత్రంగా సామాజిక తనిఖీ ప్రజా వేదిక

### - 13,732 రూపాయల రికవరీకి ఆదేశాలు
### - ఎపిడి సత్యనారాయణ
### - ముత్తారంలో 15వ విడత సామాజిక తనిఖీ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన 15వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదికను అధికారులు తూతూ మంత్రంగా నిర్వహించారు. 01.04.2024 నుంచి 31.03.2025 వరకు మండలంలో గ్రామాల్లో నిర్వహించిన 7.31లక్షల ఉపాధి హామీ పనులకు గాను ఇటీవల గ్రామాల్లో సామాజిక తనిఖీలు చేపట్టారు. ఇందులో 13,732 రూపాయలను లబ్ధిదారులకు చెల్లించనందున రికవరీకి ఆదేశాలు జారీ చేసినట్లు సోషల్ ఆడిట్‌లో తేటతెల్లమయ్యింది. ఈ కార్యక్రమంలో ఎపిడి సత్యనారాయణతోపాటు అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ కొమురయ్య, అంబుడ్స్‌మెన్ శరత్ కుమార్, ఎంపిడిఓ సురేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## మంథని నియోజక వర్గంలో కూడా దళిత బంధు అమలు చేయాలి

ముత్తారం, ప్రభాతవార్త.



మంథని నియోజక వర్గంలో కూడా దళిత బంధు అమలు చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తన నియోజక వర్గంలో దళిత బంధు ఇస్తుంటే మంథని నియోజక వర్గ దళితులకు దళిత బంధు ఇచ్చేందుకు మంత్రి శ్రీధర్‌బాబుకు మనస్సు రావడం లేదా అని ప్రశ్నించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం దళితుల అభ్యున్నతికి దళిత బంధు పథకాన్ని తీసుకు వచ్చిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం దళితులను చిన్న చూపుతో చూస్తూ ఈ పథకాన్ని అమలు చేయడం లేదని అన్నారు. వెంటనే మంథని నియోజక వర్గంలో సైతం దళితు బంధును అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## సింగరేణికి బకాయిలను వెంటనే చెల్లించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.



రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన విద్యుత్తు, బొగ్గు బకాయిలు సింగరేణి సంస్థకు వెంటనే చెల్లించాలని సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2వ గనిపై బిఎంఎస్ వాల్ పోస్టర్స్‌ను ఆవిష్కరించారు. ప్రధాన కార్యదర్శి యతిపతి సారంగపాణితో కలసి మాట్లాడుతూ బొగ్గు పరిశ్రమల పరిరక్షణ, కార్మిక హక్కుల సంరక్షణ లక్ష్యంగా చేపట్టిన దేశవ్యాప్త ఆందోళన కార్యక్రమాలు, ఉద్యమాలను సింగరేణి కార్మికులు భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. గతంలో 1.3 లక్షల ఉద్యోగులతో 30 మిలియన్ టన్నుల ఉత్పత్తి జరిగిందని, ప్రస్తుతం 39వేల ఉద్యోగులతో 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి జరుగుతోందని, కోల్ ఇండియాలో 6.5 లక్షల ఉద్యోగులు ఉండగా, ప్రస్తుతం 2 లక్షల ఉద్యోగులతో 800 మిలియన్ టన్నులు ఉత్పత్తి చేస్తున్నారు. ఉత్పత్తిలో పెరుగుదల గణనీయంగా పెరిగిందని, ఉద్యోగుల సంఖ్య భారీగా తగ్గిందని తెలిపారు. శాశ్వత ఉద్యోగుల సంఖ్య తగ్గుతూ, తక్కువ వేతనం, భద్రత లేని పరిస్థితుల్లో కాంట్రాక్ట్ కార్మికులను వినియోగిస్తున్నారని, వారికి కనీస వేతనాలు, సురక్షిత పని వాతావరణం, వైద్య సదుపాయాలు, నివాస క్వార్టర్లు లేవని, తెలంగాణ రాష్ట్రంలో గత 12సంవత్సరాలుగా కనీస వేతన సవరణ జరగలేదని అన్నారు. సింగరేణిలో కోల్ ఇండియా మాదిరిగా హై పవర్ కమిటీ వేతనాలు ఇప్పటికీ అమలు కాలేదని, వెంటనే అమలు చేయుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో పరిపాలన విభాగం గాడు తప్పిందని, అందుకే రాజకీయ జోక్యం తగ్గించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కర్రావుల మహేష్, పొన్నమనేని వేణుగోపాల రావు, ఆకుల హరిణ్, సాయవేణి సతీష్, పెంచాల వెంకటస్వామి, ఎల్లావుల కోటయ్య, పోతరబోయిన విజయ్ కుమార్, సంగాని సాంబయ్య, చెన్న సతీష్, ఆకుల కోటేష్, పింగిలి అజయ్ కుమార్, జి.నరసింహులు, తుమ్మ గట్టయ్య తదితరులున్నారు.

## బిఆర్ఎస్‌వి రాష్ట్ర స్థాయి విద్యార్థి సదస్సు కు తరలిన నాయకులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



బిఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర స్థాయి విద్యార్థి సదస్సు ఘనంగా జరిగింది. బిఆర్ఎస్ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా బిఆర్ఎస్‌వి అధ్యక్షుడు కొయ్యడ సతీష్ గౌడ్ నాయకత్వంలో పెద్దపల్లి నియోజకవర్గంలోని బిఆర్ఎస్‌వి నాయకులు హైదరాబాద్‌కు వెళ్లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులకు భవిష్యత్తు కార్యాచరణపై ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించారు. అనంతరం బిఆర్ఎస్‌వి జిల్లా అధ్యక్షుడు కొయ్యడ సతీష్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ కమీషన్లు, స్కామ్‌లు, బనకచర్ల ప్రాజెక్టు ద్వారా జరుగుతున్న నీళ్ల దోపిడీ ,అక్రమ కట్టడాలపై సదస్సులో లోతైన చర్చ జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ అక్రమాలకు వ్యతిరేకంగా ఎలాంటి ఉద్యమాలు చేపట్టాలనే విషయాలపై సమగ్రంగా చర్చించి విద్యార్థి నాయకులకు దిశా నిర్దేశం చేశారని ఆయన వివరించారు. ఈ సదస్సులో పెద్దపల్లి జిల్లా నుంచి లవన్ కుమార్, నూనెటి కుమార్ యాదవ్, మ్యాడగొని శ్రీకాంత్, కాశీపాక వాసు, గుండేటి మహేందర్, బాలసాని నరేష్ గౌడ్, ముత్యం లక్ష్మణ్ గౌడ్, జబర్దస్త్ శ్రీకాంత్, ధర్మలా రవి, అరుణ్ కుమార్, మణికంఠ, హేమంత్ తదితరులున్నారు.

## యూరప్ ఖండంలోని అత్యంత ఎత్తైన శిఖరాన్ని అధిరోహించనున్న తండ్రి కొడుకులు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



యూరప్ ఖండంలోని అత్యంత ఎత్తైన శిఖరం మోంట్ ఎల్బ్రోస్ 5642 మీ (18,150 అడుగుల) పర్వతాన్ని పెద్దపల్లి జిల్లాకు చెందిన తండ్రి కొడుకులు అధిరోహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సే నో టూ డ్రగ్స్ పోస్టర్‌ను ఆవిష్కరించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, 9వ తరగతి చదువుతున్న వివేకానంద రెడ్డి, అతని తండ్రి మహిపాల్ రెడ్డి జూలై 28న యూరప్ ఖండంలోని అత్యంత ఎత్తైన శిఖరం మోంట్ ఎల్బ్రోస్ పర్వతారోహణకై బయల్దేరుతారని, దాదాపు 10 రోజుల పాటు జరిగే ఈ ప్రయాణంలో పర్వతాన్ని అధిరోహించి పర్వతంపై సే నో టు డ్రగ్స్ అనే పెద్దపెల్లి డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్, తెలంగాణ రాష్ట్ర లోగో కలిగిన త్రివర్ణ పతాకం కలిగిన బ్యానర్‌ని ప్రదర్శిస్తారని తెలిపారు. విద్యార్థి వివాకానంద రెడ్డి తన తండ్రి లెంకల మహిపాల్ రెడ్డి ఇంటర్నేషనల్ మోంట్ నియర్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హోల్డర్, మాజీ సైనికుడు అయినటువంటి వాళ్ల నాన్న దగ్గరే శిక్షణ తీసుకోవడం జరిగింది, తన తండ్రి ఆధ్వర్యంలోనే పర్వతాన్ని విజయవంతంగా అధిరోహించి పెద్దపెల్లి జిల్లాకు, తెలంగాణ రాష్ట్రానికి గొప్ప పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తానని ఈ సందర్భంగా వివేకానంద రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డున పడేసే విధంగా ఇచ్చిన ఆదేశాలను పునర్ సమీక్షించుకోవాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.




గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న కార్మికులు లంచం తీసుకున్నారన్న ఆరోపణపై ఇద్దరు పారిశుద్ధ్య కార్మికులను విధుల నుంచి తొలగించాలంటూ కలెక్టర్ ఆదేశాలు ఇవ్వడం పట్ల ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు తోకల రమేష్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బిడ్డలు తప్పు చేస్తే తప్పును సరిదిద్ది సక్రమంగా నడిపించాల్సిన తండ్రి పాత్రలో ఉన్న కలెక్టర్ వారిని రోడ్డున పడేసే విధంగా ఆదేశాలు ఇవ్వడం పట్ల పునర్ సమీక్షించుకోవాలని కోరారు. గత ప్రభుత్వంలో ప్రగతిభవన్ నుండి వచ్చిన ఆదేశాలను సైతం దిక్కరించిన ఇదే ప్రభుత్వ ఆసుపత్రిలో సూపర్వైజర్‌ను తొలగించి అతని చావుకు కారణమైన ఇదే ప్రభుత్వ ఆసుపత్రి ఏనాడు జీతభత్యాల కోసం పట్టించుకోని ఇదే గవర్నమెంట్ ఆసుపత్రిలో పారిశుద్ధ్య కార్మికులపై కొరడకొట్టినట్టుగాగా వ్యవహరించడం సరికాదని అభిప్రాయపడ్డారు. పారిశుద్ధ్య కార్మికుల సేవలను గుర్తించినట్లయితే కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, పని గంటలు పెంచే 282 జీవోను రద్దు చేయాలని, కార్మికులకు పిఎఫ్ కనీస పెన్షన్ 9,000 వేలు ఇవ్వాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైద్యశాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు సీపర్స్, సెక్యూరిటీ గార్డ్స్, పేషంట్ కేర్ తదితర రంగాల కార్మికులు తమ హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.




## దుద్దిళ్ల కుటుంబానికి రుణపడి ఉంటా

మంథని ప్రభాతవార్త



దుద్దిళ్ళ కుటుంబానికి రుణపడి ఉంటా అని కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు అన్నారు. శుక్రవారం మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన వైనాల రాజు కమిటీ డైరెక్టర్లు శనివారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని దివంగత శ్రీపాద రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైనాల రాజు మాట్లాడుతూ తమపై నమ్మకంతో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి అప్పగించిన మంత్రి శ్రీధర్ బాబుకు పిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శీను బాబు లకు కృతజ్ఞతలు అని అన్నారు. తాను ఎఎంసి మార్కెట్ కమిటీ చైర్మన్ గా రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తానని అలాగే సకాలంలో రైతుల యొక్క ధాన్యం కొనుగోలులో అయ్యేలా చూస్తానని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు అండతో రైతులకు ఎటువంటి సమస్యలు రాకుండా మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. డైరెక్టర్ల తో కలిసి వ్యవసాయ మార్కెట్ కమిటీ పక్క భవనం ఏర్పాటుకు కృషి చేస్తామని అలాగే నూతన గిడ్డంగి ఏర్పడేలా మంత్రితో మాట్లాడడం జరుగుతుందని అన్నారు. చైర్మన్ వైనాల రాజు వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, డైరెక్టర్లు ఇనగంటి భాస్కరరావు, ముస్కుల నరేందర్ రెడ్డి, సురభి జగన్ మోహన్ రావు, పుల్లెల సతీష్ ,సిద్ధం మురళి, గుగులోతు ప్రవీణ్ నాయక్, బుచ్చారావు, గుండా భాస్కర్, గుమ్మడి వెంకన్న, ఆ రెల్లి శ్రీనివాస్, తోపాటు భద్రపు శంకర్ చొప్పరి శేఖర్, అనవేనసది, మాతంగి సది, గండేపల్లి రవి, బొజ్జ సతీష్ , లలు గుండేటి రమేష్ , కామెర నరేష్,తదితరులు ఉన్నారు.

## కరెంట్ షాక్ తో రైతు మృతి

మంథని రూరల్ ప్రభాతవార్త



కరెంట్ షాక్ తో రైతు మృతి చెందిన విషాద ఘటన మంథని మండలంలోని ఎక్లాస్పూర్ గ్రామంలో శనివారం చోటుచేసుకుంది ఎక్లాస్పూర్ గ్రామానికి చెందిన దండిగా కొమురయ్య (62) తన పొలం వద్ద వెళ్లాడు బోరు వద్ద ఉన్న మోటార్ స్టాటర్ దగ్గర ఎల్టి వైర్ తగలడంతో షాక్ తగిలి రైతు కొమురయ్య అక్కడికక్కడే మృతి చెందాడు విషాద ఘటనతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు మృతునికి ముగ్గురు కుమారులు ఉన్నారు మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మాజీ వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు సతీమణి కృష్ణవేణి తల్లి మంతెన వెంకట లక్ష్మి ఇటీవల మరణించగా కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శనివారం పరామర్శించారు. హుస్నాబాద్‌లోని వారి నివాసంలో మృతురాలు వెంకట లక్ష్మి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, మాజీ సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, నాయకులు చల్లా సమ్మయ్య, పాపారావు, రవీందర్, పప్పు చంద్రమౌళి, సదానందం, రమేష్ తదితరులున్నారు.

# ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణంపై అధికారుల నిరక్ష్యం

## పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ కలెక్టర్‌కు లేఖ

పెద్దపల్లి, ప్రభాతవార్త



రామగుండం ఈఎస్ఐ ఆసుపత్రి ప్రాజెక్టులో జరుగుతున్న జాప్యంపై పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 100 పడకల ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం 2018లోనే ఆమోదం తెలిపి నిధులు మంజూరు చేసినా, రాష్ట్ర ప్రభుత్వం జనవరి 2025లో అనుమతినిచ్చినా ప్రాజెక్టు ఇంకా ప్రారంభ దశలోనే ఉండటంపై ఆయన జిల్లా కలెక్టర్‌కు లేఖ రాశారు. ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతమైన రామగుండంలోని వేలాది మంది కార్మికులకు మెరుగైన వైద్య సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మాత్రమే అందుబాటులో ఉండటంతో కార్మికులు పెద్ద రోగాల బారిన పడితే హైదరాబాద్ వరకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ప్రజా ఆరోగ్యానికి అత్యంత ముఖ్యమైన ఈ ప్రాజెక్టులో జరుగుతున్న జాప్యం పరిపాలనా సమన్వయం లోపానికి నిదర్శనమని ఆయన దుయ్యబట్టారు. ప్రాజెక్టు పనులను తక్షణమే ప్రారంభించేలా ఈఎస్ఐ, రాష్ట్ర ప్రభుత్వ సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆయన కోరారు. సైట్ ఏర్పాటు, నీరు, విద్యుత్ వంటి ప్రాథమిక సదుపాయాలతోపాటు ఇతర అనుమతులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ప్రాజెక్టు ఆలస్యానికి గల కారణాలను తెలుసుకునేందుకు అన్ని సంబంధిత అధికారులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి, పనుల పూర్తికి నిర్దిష్ట గడువులు విధించాలని ఆయన డిమాండ్ చేశారు. రామగుండం ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారని మండిపడిన ఎంపీ వంశీకృష్ణ ఈ ప్రాజెక్టును ఇకపై ఎంతమాత్రం నిరక్ష్యం చేయబోమని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి పనులు ప్రారంభించకపోతే తాను స్వయంగా రంగంలోకి దిగి ఆందోళన చేస్తానని హెచ్చరించారు. ఈ ప్రాజెక్టు పూర్తయ్యే వరకు తన పోరాటం ఆగదని ఆయన తేల్చిచెప్పారు.

## ఆర్ఎంపి,పిఎంపి సంఘం అభివృద్ధి కోసం రూ.10 వేలు విరాళం

ధర్మపురి, ప్రభాతవార్త



ధర్మపురి ఆర్ఎంపి పిఎంపి సంఘం అభివృద్ధి కోసం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దామెర రాం సుధాకర్ రావు తన వంతుగా రూ. 10 వేలు విరాళాలు అందించారు.గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆర్.ఎం.పి పిఎంపి వైద్యులు ఎల్లవేళలా వైద్య సేవలు అందిస్తుంటారని భావించిన రాం సుధాకర్ రావ్ తన వంతుగా చిరు సాయం అందించాలని రూ.10 వేల విరాళాలను స్థానిక బిజెపి నాయకులకు పంపించారు. సదరు నాయకులు వాటిని ఆర్.ఎం.పి పి.ఎం.పి సంఘం అధ్యక్షులు వేముల నరేష్ , కార్యవర్గ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గాజు భాస్కర్, బెజ్జారపు లవన్, బండారి లక్ష్మణ్,సత్యనారాయణ, ఆర్ఎంపీ వైద్యులు ఉన్నారు.

## ప్రతి పాఠశాలలో గ్రంథాలయ నిర్వహణ ఉండాలి

ధర్మపురి,ప్రభాతవార్త




ప్రతి పాఠశాలలో గ్రంథాలయ నిర్వహణ ఉండాలని మండల విద్యాధికారిని సీతాలక్ష్మి అన్నారు. పాఠశాల సముదాయ సమావేశంలో భాగంగా ధర్మపురి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం గ్రంథాలయ నిర్వహణ పై ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎంఈఓ మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని ,గ్రంథాలయం అనేది పాఠశాలకు విజ్ఞాన సముపార్జన కేంద్రం అని అన్నారు. ప్రతి పాఠశాలలో గ్రంథాలయాన్ని నిర్వహిస్తూ, విద్యార్థులకు పుస్తక పఠనంపై ఆసక్తి కలిగేలా ప్రేరేపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు కొలిచాల శ్రీనివాస్, రిసోర్స్ పర్సన్స్ బండారి సతీష్,శీలం రాజేష్ , మోటూరి రు నరేష్, సిఆర్పి నరెడ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి నదిలో మొసలి సంచారం

### భయాందోళనలో భక్తులు

ధర్మపురి, ప్రభాతవార్త



ధర్మపురి క్షేత్రంలోని గోదావరి నదిలో మొసలి సంచరిస్తుండడంతో స్థానికులతో పాటు వివిధ ప్రాంతాల నుండి గోదావరి నదికి వచ్చే భక్తులు భయాందోళన చెందుతున్నారు. గత కొన్ని రోజుల క్రితం నదిలో మొసలి కనిపించందని చేపల వేటకు వెళ్ళిన జాలర్లు స్థానికులకు తెలుపగా, శనివారం రోజున తిరిగి మొసలి కనిపించడంతో కొందరు వీడియో తీసి పలు వాట్సప్ గ్రూప్ లలో వీడియోను పంపించారు.వీడియోను చూసిన స్థానికులు గోదావరి నదికి వెళ్లాలంటే జాగ్రత్త పడాలని చర్చించుకుం టున్నారు.భక్తులు స్నానాలు చేసే ప్రదేశంలో మొసలి సంచరిస్తుండడంతో ప్రతిరోజు గోదావరి నదికి వెళ్లే స్థానికులు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి మొసలిని పట్టుకునేందుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలి**

**-జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

పెగడపల్లి, ప్రభాతవార్త,

మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓ.పి సేవలు, ఐపీ సేవలు, రికార్డ్స్ ల్యాబ్ రికార్డ్స్, ఐపీ రికార్డ్స్, మెడికల్ ఫార్మసి ఫీవర్ రిజిస్టర్ పరిశీలించి డాక్టర్లు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వర్షాకాలం సీజనల్ వ్యాధులు పై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రబలకుండా అవసరమైన మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు. ఆరోగ్య కేంద్రం ఆవరణంలో పేషంట్ల గదులలో శుభ్రంగా ఉండేలా చూడాలి. పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఆసుపత్రిలో వైద్య సేవలను గురించి నేరుగా పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని చుట్టుపక్కల ఖాళీ ప్లేస్ ఆవరణంలో పిచ్చి మొక్కలు ముండ్ల చెట్లు తొలగించి వెంటనే శానిటేషన్ చేపించాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ప్రమోద్ కుమార్, తాసిల్దార్ రవీందర్, వైద్యాధికారి నరేష్ తదితరులు ఉన్నారు.



# ధర్మపురి వార్త

## ఏఎంసీ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గొల్లపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మండలం లోని దమ్మన్నపేట లో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించగా ఏ ఎం సి చైర్మన్ భీమ సంతోష్ ప్రారంభించారు.ఈ వైద్య శిబిరంలో రైతుల యొక్క 180 పాడి పశువులకు పొదుగు వాపు వ్యాధి ,గర్భకోశ సంబంధిత వ్యాధుల నివారణకు చికిత్స అందించారు పాలలో ఫ్యాట్ శాతం పెంచేందుకు,ఎదకురాని పశువులకు అవసరమైన మందులను అందజేశారు. పాడిపశువులు అనారోగ్యానికి గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పాలు అధిక దిగుబడినిచ్చే సూచనలను పశువైద్యాధికారి రవీందర్ అందించారు.ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ మాట్లాడుతూ వర్షాకాలంలో పశువులు అనారోగ్యానికి గురి కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి , డైరెక్టర్లు అత్తెన శివయ్య, జేరిపోతుల కొమరయ్య, ఓరుగంటి తిరుపతి, ఊట్కూరి సురేందర్ రెడ్డి,మార్కెట్ కార్యదర్శి వరలక్ష్మి ,మార్కెట్ కార్యాలయ సిబ్బంది, మాజీ సర్పంచ్ మిల్కూరి చంద్రయ్య,రైతులు బొలిశెట్టి నరేష్,మామిడిపల్లి రమేష్,బంగుడపు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పై మట్టి తొలగింపు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల కు వరద నీటితో కొట్టుకు వచ్చిన మట్టి మండల కేంద్రం లోని బస్టాండ్ వద్ద కట్టలు కట్టలుగా ఉండడం తో దిచక్ర వాహనదారులు ప్రమాద బారిన పడే అవకాశమున్నందున గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డి పరిశీలించి వెంటనే స్పందించిన ఆయన బ్లేడు ట్రాక్టర్ తో మట్టిని తొలగించారు.సమీపం లోని దుకాణదారులు,గ్రామ ప్రజలు అభినందించారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ డిప్యూటి సీఎం

బయ్యారం,జూలై 26,ప్రభాతవార్త:

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని శనివారం మండలంలోని సింగారం గ్రామపంచాయతీలో రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య ఆవిష్కరించారు. మండలపార్టీ అధ్యక్షుడు తాత గణేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు బానోత్ హరిప్రియ, శంకర్‌నాయక్‌లతో కలసి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామిలను అమలు చేసే వరకు వారి వెంట పడుతూనె ఉంటామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి, సీఎం రేవంత్‌రెడ్డికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లాపరిషత్ చైర్మన్ ఆంగోతు బిందు, ఐలయ్య, మురళికృష్ణ, సత్యనారాయణ, శ్రీను, సునిల్, నరేష్, వీరబాబు, శ్రీను, శోభన్, శ్రీకాంత్, లెనిన్, కీర్తి ఉదయ్, సతీష్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# శాతవాహనలో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:





శాతవాహన విశ్వవిద్యాలయంలో పరిపాలన భవన మొదటి అంతస్తులో పరీక్షల విభాగం కొరకు నిర్మించిన భవనాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. విశ్వవిద్యాలయంలో అంతర్గత నీటి సరఫరా పైప్ లైన్ ఏర్పాటు చేయడానికి 2.10 కోట్ల రూపాయల వ్యయంతో శంకుస్థాపనతో పాటు కొత్తగా మరమ్మతులు చేసిన సెమినార్ హాల్ ను శనివారం ప్రారంభించి ఆయన మాట్లాడరు..2008లో దాదాపు 200 ఎకరాలు సేకరించి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించామని,పార్లమెంట్ సభ్యుడిగా ఉండి కాంపౌండ్ వాల్ నిర్మాణం కూడా పూర్తి చేశామని అన్నారు. కొత్త కోర్సుల కోసం, ప్రాంగణాల కోసం ప్రయత్నించామని మరలా కాంగ్రెస్ ప్రభుత్వమే హుస్నాబాద్ లో ఇంజనీరింగ్ కాలేజి, కరీంనగర్ క్యాంపస్ లో న్యాయ కళాశాలను ఈ విద్యా సంవత్సరానికి తీసుకువచ్చామని వివరించారు.పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నప్పుడు ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కోర్సు తెచ్చామని అధికారములో ఉన్నా, ప్రతి పక్షంలో ఉన్నా కరీంనగర్ జిల్లాను విద్యలో ముందుంచటానికి ప్రయత్నం చేసానని ఇప్పుడుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యాకు మొదటి ప్రాధాన్యత ఇస్తూయంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, ఎర్త్ సైన్స్ యూనివర్సిటీల ఏర్పాటుతో తెలంగాణలో విద్యాపరమైన ఆవిష్కరణలు చేస్తున్నామని తెలిపారు. ఆదర్శ పాఠశాలలు అభివృద్ధికైమాతృభాష, అంతర్జాతీయ భాషైన ఇంగ్లీష్ కి కూడా ప్రాధాన్యత ఇస్తున్నామని ముఖ్యముగా విద్యార్థులుస్కిల్స్ పెంచుకొని మంచి ఉద్యోగాలు సంపాదించాలని, ఉపాధి అవకాశాలు మెరుగుపర్చుకోవాలని జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు యూనివర్సిటీ అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు.శాతవాహన యూనివర్సిటీని తెలంగాణలోనే అత్యున్నత స్థానం పొందేలా విద్యార్థులు, అధ్యాపకులు కష్టపడాలని, విద్యార్థులు పోటీ ప్రపంచంలో గమ్యాన్ని చేరేలా కష్టపడాలన్నారు.ఇప్పటికే 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని మార్చిలోపు ఇంకో 40 వేల ఉద్యోగాలు భర్తీ చేసి లక్ష ఉద్యోగాలిస్తమన్నారు. శాతవాహనులు పరిపాలించినందుకు విశ్వవిద్యాలయంలో వారి విగ్రహాన్ని ఆవిష్కరణ చేసుకుందామన్నారు.శాతవాహన ఉత్సవాలు కరీంనగర్ లో ఘనంగా జరుపుకుందామని జిల్లా కేంద్రం ముద్దు బిడ్డగా యూనివర్సిటీనీ మరింత అభివృద్ధి చేస్తామని చెప్పారు.ఉమ్మడి జిల్లాకు ఎక్కడ విద్యకు సంబంధించిన సమస్యలు ఎదురైన తన దృష్టికి తీసుకురమ్మని కోరారు. విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ఆచార్య ఉమేష్ కుమార్ మాట్లాడుతూడిసెంబర్ 4 న ముఖ్యమంత్రి పెద్దపల్లి వచ్చినప్పుడు లా కాలేజి,ఇంజినీరింగ్ కాలేజీ ఇస్తామన్నారని, ఆరు నెలలలోనే మంత్రి సహకారముతో తెచ్చామని తెలిపారు.శాతవాహన యూనివర్సిటీ అభివృద్ధికి మంత్రి పొన్నం కట్టుబడ్డారని పలు అభివృద్ధి కార్యక్రమాలలో మంత్రి ముందున్నారని విశ్వ విద్యాలయాన్ని విద్యలో, పరిశోదనలో రాష్ట్రంలో ముందుంచటానికి ప్రయత్నం చేస్తామని చెప్పారు.త్వరలో న్యాయ కళాశాలను దాదాపు 18 కోట్లతో నిర్మిస్తామని ప్రభుత్వ సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, శాతవాహన యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య జాస్తీ రవికుమార్, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సుజాత, ఓఎస్డి టు వీసీ డా. హరికాంత్, పరీక్షల నియంత్రణధికారి డా. సురేష్ కుమార్, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా. జయంతి, వివిధ విభాగధిపతులు, జిల్లాకు చెందిన ముఖ్యనేతలు,అధికారులు, విశ్వవిద్యాలయ విద్యార్థులు పాల్గొన్నారు.

# చిగురుమామిడి మండలం లో 1727 రేషన్ కార్డుల పంపిణి

**-పదేండ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు**

**-శరవేగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు**

**-మంత్రి పొన్నం ప్రభాకర్**

చిగురుమామిడి, ప్రభాత వార్త:



చిగురు మామిడి మండల కేంద్రంలో శనివారం రోజున స్థానిక మహా లక్ష్మి గార్డెన్ లో నూతన రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి ,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు,మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు చెక్కులు,స్టీల్ బ్యాంక్ సామాగ్రి, కాటమయ్య రక్షణ కవచాలు లబ్ధిదారులకు మంత్రి పొన్నం ప్రభాకర్ అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్వినీ తానాజీ, లక్ష్మి కిరణ్, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి,ఇతర ముఖ్యనేతలు,అధికారులు పాల్గొన్నారు.ఈరోజు సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ చిగురు మామిడి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించుకున్నాం. గత 10 సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు .కొత్తగా పుట్టిన వారు పెళ్లి అయి వచ్చిన వారికి కూడా ఇవ్వలేదు.ప్రజా పాలన ప్రభుత్వం లో చిగురు మామిడి మండలం లో రాజకీయాలకు అతీతంగా రేషన్ కార్డులు దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ రేషన్ కార్డులు ఇస్తున్నాం.ఈ మండలంలో నేటికీ 1727 కొత్త రేషన్ కార్డులు ఇచ్చాము, భవిష్యత్తు లో మరిన్ని కూడా ఇవ్వబోతున్నాము.కొత్తగా 3988 మంది రేషన్ కార్డులో పేర్లు కూడా నమోదు చేసుకున్నారు. కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 7 మందికి చెక్కులు ఇచ్చాము.ఇప్పటికీ 341 ఇందిరమ్మ ఇళ్లకు ఎంపిక చేసుకున్నాం.అందులో 105 మంది ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం పని నడుస్తుంది.మిగిలినవి ప్రారంభించాల్సి ఉన్నవి.ఇందిరమ్మ ఇళ్లు కట్టుకునే వారికి ఇబ్బంది ఉంటే మహిళా సంఘాల నుండి లక్ష రూపాయలు వరకు రుణం ఇస్తున్నారు.8 ట్రాక్టర్ల ఇసుక ఉచితంగా ఇస్తున్నాం.వడ్డీలేని రుణాలు కోటి 26 లక్షల 63 వేలు రూపాయలు చెక్కులు అందిస్తున్నాం. 50 మందికి కాటమయ్య రక్షణ కవచాలు పంపిణీ చేస్తున్నాం.చిగురు మామిడి మండలంలో 46 హోటల్ లు ఉన్నాయి.వారికి 100 చొప్పున గ్లాస్ లు అందించాం.ఈ మండలంలో ఇప్పటికీ 20 యూనిట్లు స్టీల్ బ్యాంక్ పంపిణీ చేస్తున్నాం. త్వరలో మరో 17 యూనిట్లు స్టీల్ బ్యాంక్ పంపిణీ చేస్తాం.పెళ్ళిళ్ళు శుభకార్యాలకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడవద్దని స్టీల్ బ్యాంక్ పంపిణీ చేస్తున్నాం.పర్యావరణాన్ని కాపాడుకోవడానికి మన ఆరోగ్యాలను కాపాడుకోవడానికి స్టీల్ సామాగ్రి వాడాలి. ప్లాస్టిక్ వాడకం వల్ల క్యాన్సర్ ఇతర వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. భవిష్యత్ లో ప్లాస్టిక్ వాడకుండా చర్యలు తీసుకోవాలి. స్టీల్ బ్యాంక్ వాడేలా హోటల్ లలో చూడాలి అధికారులు చర్యలు తీసుకోవాలి. ప్రతి ఇంట్లో కరివేపాకు , నిమ్మ , జామ, మునగ చెట్లు నాటాలి. అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించాం.మహిళలను ఆర్టీసీ బస్సులకు యజమానులను చేశాం.200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నాం.సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తున్నాం.సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం. ఇందిరమ్మ ఇళ్లు , కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నాం.కాంగ్రెస్ వస్తె కరెంట్ఉండదన్నారు.ప్రజలకు ఎక్కడ ఇబ్బంది లేకుండా కరెంట్ అందిస్తున్నాంసాగు నీరు అందిస్తున్నాం.పంట ధాన్యం కొనుగోలు చేస్తున్నాం.మీరు ఊహించిన దానికన్నా ఎక్కువగా ప్రభుత్వ కార్యక్రమాలు జరుగుతున్నాయి అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

పెగడపల్లి, ప్రభాతవార్త

మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓ.పి సేవలు, ఐపీ సేవలు, రికార్డ్స్ ల్యాబ్ రికార్డ్స్, ఐపీ రికార్డ్స్, మెడికల్ ఫార్మసి ఫీవర్ రిజిస్టర్ పరిశీలించి డాక్టర్లు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వర్షాకాలం సీజనల్ వ్యాధులు పై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రబలకుండా అవసరమైన మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని చుట్టుపక్కల ఖాళీ ప్లేస్ ఆవరణంలో పిచ్చి మొక్కలు ముండ్ల చెట్లు తొలగించి వెంటనే శానిటేషన్ చేపించాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ప్రమోద్ కుమార్, తాసిల్దార్ రవీందర్, వైద్యాధికారి నరేష్ తదితరులు ఉన్నారు.

## ఆగస్టు 15 నాటికి రెవెన్యూ సదస్సు

# దరఖాస్తుల పరిష్కారం

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

-పెండింగ్ రెవెన్యూ సదస్సుల దరఖాస్తులు డిస్పోజ్ చేసే వరకు రెవెన్యూ సిబ్బంది సెలవులు రద్దు

-రెవెన్యూ శాఖపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన కలెక్టర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త



ఆగస్టు 15 నాటికి రెవెన్యూ సదస్సు దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రెవెన్యూ శాఖ పై అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారం, భూ భారతి దరఖాస్తుల, ప్రజావాణి దరఖాస్తులు, మీ సేవా దరఖాస్తులు, రేషన్ కార్డు దరఖాస్తుల సర్వే పై కలెక్టర్ సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి రెవెన్యూ సదస్సులలో ప్రజల నుంచి భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు ఆన్ ్లైన్ లో నమోదు చేయాలని అన్నారు. భూ సమస్యల దరఖాస్తుల డిస్పోజల్ చాలా నెమ్మదిగా ఉందని కలెక్టర్ తెలిపారు. సాధా ్బైనామా దరఖాస్తులు కూడా వెరిఫికేషన్ చేసి పెట్టుకోవాలని, హై కోర్టు నుంచి అనుమతి రాగానే సదరు దరఖాస్తుల పరిష్కరించేందుకు సిద్దంగా పెట్టుకోవాలని అన్నారు. ఆగస్టు 15 నాటికి భూ భారతి దరఖాస్తులను పూర్తి స్థాయిలో డిస్పోజ్ చేయాలని, ఇక నుంచి జిల్లాలో రెవెన్యూ సిబ్బంది సెలవు రోజుల్లో కూడా పని చేయాలని కలెక్టర్ తెలిపారు. మనం తిరస్కరించే ప్రతి దరఖాస్తుకు ఖచ్చితమైన కారణం ఉండాలని, సదరు వివరాలు దరఖాస్తు దారుడికి సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే 15 రోజులు రెవెన్యూ శాఖ అధికారులు చాలా కీలకంగా పరిగణించాలని అన్నారు. నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం అర్హత ఉన్న ప్రతి దరఖాస్తు పరిష్కరించాలని అన్నారు. మనమే రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు తీసుకుని తిరస్కరిస్తే అనవసరంగా అసంతృప్తి వస్తుందని, అర్హత ఉన్న ప్రతి దరఖాస్తు తప్పనిసరిగా పరిష్కరించాలని, తిరస్కరించే దరఖాస్తులు ఏదైనా డాక్యుమెంట్ ఉంటే ఆమోదించే పరిస్థితి ఉంటే వాటిని ఫాలో అప్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, తహశీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కూలి కోసం పోతే ప్రాణం మీదికి వచ్చింది

**-వరి నాట్లకు పోయి వాగులో చిక్కుకున్న మహిళ కూలీలు**

**-చాకచక్యంగా తాడు సహాయంతో కాపాడిన స్థానికులు**

**-ఊపిరి పీల్చుకున్న గౌరెడ్డిపేట గ్రామస్తులు**

పెద్దపల్లి, ప్రభాతవార్త

పొట్ట తిప్పల కోసం పొరుగు ఊరికి కూలి కోసం నాట్లు వేయడానికి పోతే మా ప్రాణాలకే ముప్పు వచ్చిందని గౌరెడ్డి పేటకు చెందిన మహిళ కూలీలు ఆవేదన చెందారు. పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం జొన్నల మల్యాల సమీపంలోని నక్కల వాగు శనివారం ఉధృతంగా ప్రవహిస్తుండడంతో వరి నాట్లు వేయడానికి వచ్చిన మహిళ కూలీలు వాగులో చిక్కుకున్నారు. మల్యాల నుండి పోచంపల్లి వెళ్లే దారిలో నక్కల వాగు అవతలి ఒడ్డు వైపు ఉన్న రైతుల పొలాలలో పెద్దపల్లి మండలం గౌరెడ్డి పేట గ్రామం నుండి 15 మంది మహిళా కూలీలు వరి నాట్లు వేయడానికి రాగాఉదయం వర్షం అంతంతమాత్రంగా ఉండడంతో అవతలి వైపుకు దాటిన కూలీలందరూ పని ముగించుకుని తిరిగి వచ్చే క్రమంలో మధ్యాహ్నం కురిసిన కొండపోత వర్షానికి నక్కల వాగు ఉధృతం అయి అందులో చిక్కుబడిపోయారు. వెంటనే విషయం తెలుసుకున్న మల్యాల గ్రామానికి చెందిన కొందరు యువకులు తాళ్ల సహాయంతో కూలీల అందరిని క్షేమంగా బయటికి తీసుకొచ్చారు.

